


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 | సంచిక : 340 | పేజీలు : 8+8 | ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ : పి. గౌతమి | శుక్రవారం 25 జూలై 2025

Published form Medchal Malkajgiri, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda

## భారీ వర్షాలు... అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు

- ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఢిల్లీ నుంచి సీఎంవో అధికారులతో సమీక్ష
- ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచన



**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్‌తో పాటు తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నందున అధికార యంత్రాంగాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అప్రమత్తం చేశారు. రేవంత్ రెడ్డి ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. అక్కడి నుంచే సీఎంవో అధికారులతో ఆయన మాట్లాడారు. అన్ని జిల్లాల కలెక్టర్లు, వివిధ విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసేలా దిశానిర్దేశం చేయాలని ఆదేశించారు.

ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టాలని, నీటి ఉద్ధృతి ఉన్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలని అన్నారు. ఎలాంటి పరిస్థితులు వచ్చినా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ప్రజలకు సాయం చేయడానికి అధికారులు జిల్లాల్లోనే అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

# కృష్ణా జలాలపై ఏపీ ఇష్టారాజ్యం.. కేఆర్ఎంబీకి తెలంగాణ ఫిర్యాదు

- మొన్న శ్రీశైలం నుంచి వరద జలాల తోడుకొని..
- నిన్న సాగర్ కుడి కాల్వకు నీటిని రిలీజ్ చేసుకొని
- అక్రమంగా నీటిని తరలించుకుపోతున్న ఆంధ్రప్రదేశ్
- కేఆర్ఎంబీకి ఫిర్యాదు చేసిన తెలంగాణ



**హైదరాబాద్ పెన్ పవర్:** శ్రీశైలం జలాశయం నిండక ముందే వచ్చిన వరదను వచ్చినట్టే నీటిని తరలించుకుపోతున్న ఏపీ దృష్టి ఇప్పుడు నాగార్జున సాగర్ పై పెట్టింది. కేఆర్ఎంబీ అనుమతి లేకుండా తాగు అవసరాల పేరుతో సాగర్ కుడి కాలువకు నీటిని విడుదల చేసుకున్నారు. దీనిపై తెలంగాణ కేఆర్ఎంబీకి ఫిర్యాదు చేసింది. 2023 నవంబర్ 30న ఎన్నికల కౌంటింగ్ సమయంలో ఏపి అధికారులు పోలీస్ బలగాలతో నాగార్జునసాగర్ ప్రాజెక్టు పై దౌర్జన్యంగా ప్రవేశించి ఏపీ వైపు నుంచి 13 గేట్లు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. దీంతో నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్వాణ పై తెలుగు రాష్ట్రాల మధ్య వివాద రగిలింది. సాగర్ ప్రాజెక్టు సమస్యను పరిష్కరించేందుకు కేఆర్ఎంబి కృష్ణా రివర్ యాజమాన్యం బోర్డు రంగంలోకి దిగింది. నీటి వాటాల వాడకంపై తెలుగు రాష్ట్రాల మధ్య వివాదాన్ని సద్దుమణిగేలా నీటి ఇరు రాష్ట్రాలకు నీటి వాటాలు కేటాయింపు నిర్వహించారు. దీంతోపాటు ప్రాజెక్టు నిర్వహణ విషయంలో సైతం ప్రాజెక్టు 26 గేట్లలో తెలంగాణ వైపున్న13 గేట్లను తెలంగాణ అధికారులు ఏపీ వైపు ఉన్న 13 గేట్ల నిర్వహణ ఆయా రాష్ట్రాల అధికారులే మైంటైన్ చేసేలా కేఆర్ ఎంబీ ఆదేశాలను జారీ చేసింది. అప్పటినుంచి భద్రత విషయంలో కేంద్ర సీఆర్పీఎఫ్ బలగాలు నాగార్జున సాగర్ ప్రాజెక్టును పూర్తిస్థాయిలో తమ ఆధీనంలోకి తీసుకున్నారు. సుమారు 18 నెలల పాటు ఇటు తెలంగాణ అటు ఏపీ వైపు భద్రత బలగాలు డ్యాం పై విధులు నిర్వహించారు. సాగర్ ప్రాజెక్టు పై నెలకొన్న ప్రాజెక్టు నిర్వహణ, భద్రత, నీటి వాటాల పంపకం, మరమ్మతుల వంటి విషయంలో కేఆర్ ఎంబీ తీసుకుని నిర్ణయాలకు ఆదేశాలకు ఇరు రాష్ట్రాలు కట్టుబడి పని చేస్తున్నాయి.

కానీ తాజాగానిన్న ఏపీ అధికారులు కేఆర్ ఎంబీ నిబంధనలను ఉల్లంఘించి నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుంచి కుడికాలువకు అక్రమంగా నీటిని వదిలారు. దీంతో మరోసారి తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదం రేకెత్తింది. సాగర్ కుడి కాల్వకు అక్రమ నీటి తరలింపును వెంటనే ఆపాలని కోరుతూ తెలంగాణ ఇరిగేషన్ అధికారులు కృష్ణా రివర్ బోర్డు కు ఫిర్యాదు చేశారు.

## ప్రియాంక గాంధీతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ

- రెండు రోజుల పర్యటనలో భాగంగా ఢిల్లీలో ఉన్న రేవంత్ రెడ్డి
- కులగణన వివరాలను ప్రియాంక గాంధీతో పంచుకున్న ముఖ్యమంత్రి
- బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించేందుకు అండగా ఉంటామని ప్రియాంక హామీ



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకురాలు, వాయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీని కలిశారు. రెండు రోజుల ఢిల్లీ పర్యటనలో భాగంగా ఆయన పలువురితో సమావేశమవుతున్నారు. ప్రియాంక గాంధీతో భేటీ సందర్భంగా తెలంగాణలో చేపట్టిన కులగణన సర్వేకు సంబంధించిన వివరాలను పంచుకున్నారు. దఎన్నికల్లో, విద్య, ఉద్యోగాల్లో ఓబీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి తెలం గాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ప్రియాంక గాంధీ అభినందించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించేందుకు

వివరాలు 2లో..

## ఇలాంటి సినిమాలకా మీరు సాయం చేసేది?: చంద్రబాబు, రేవంత్ రెడ్డిపై సీపీఐ నారాయణ ఫైర్



- ఆర్.నారాయణమూర్తిని చూసి చంద్రబాబు, రేవంత్ సిగ్గుపడాలన్న నారాయణ
- నారాయణమూర్తి సందేశాత్మక చిత్రాలు తీస్తాడని వెల్లడి
- అలాంటి చిత్రాలకు మాత్రం రాయితీ ఇవ్వరని విమర్శలు
- ఎర్రచందనం, బ్లాక్ మనీ, క్రైమ్ ను ప్రోత్సహించే చిత్రాలకు రాయితీ ఇస్తారని ఆగ్రహం

**పెన్ పవర్ డెస్క్:** పీపుల్స్ స్టార్ ఆర్.నారాయణమూర్తిని చూసి ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిగ్గుతో తలవంచుకోవాలని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "నారాయణమూర్తి 'యూనివర్సిటీ' అనే సినిమా తీశాడు. అందులో ప్రశ్నా పత్రాల లీకేజి

వివరాలు 2లో..

## బీసీ రిజర్వేషన్ల వ్యవహారంలో కీలక పరిణామం!

- బీసీ రిజర్వేషన్ ఆర్డినెన్స్‌ను కేంద్ర హోంశాఖకు పంపించిన గవర్నర్
- న్యాయ సలహా కోసం కేంద్ర హోంశాఖకు పంపిన జిష్ణుదేవ్ వర్మ
- సెప్టెంబర్ 30 లోగా స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి చేయాలని హైకోర్టు ఆదేశాలు



**హైదరాబాద్ పెన్ పవర్:** 42 శాతం బీసీ రిజర్వేషన్ల వ్యవహారంలో ఒక కీలక పరిణామం చోటు చేసుకుంది. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, బీసీ రిజర్వేషన్ ఆర్డినెన్స్‌ను న్యాయ సలహా నిమిత్తం కేంద్ర హోంశాఖకు పంపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఆర్డినెన్స్‌ను ఆమోదం కోసం గవర్నర్‌కు పం పించగా, తాజాగా ఆయన దానిని కేంద్ర హోంశాఖకు పంపించారు. దీనితో బీసీ రిజర్వేషన్ ఆర్డినెన్స్ మరింత ఆలస్యమయ్యే అవకాశం కనిపిస్తోంది. సెప్టెంబర్ 30లోగా స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి చేయాలని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. అదే సమయంలో, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేశాకే స్థానిక సంస్థల ఎన్నికలపై ముందుకు వెళతామని తెలంగాణ

వివరాలు 2లో..

## 2 లక్షల మందితో డోర్ టు డోర్ సర్వే.. 50 రోజులు ఎవరి జనాభా ఎంతో తేల్చాం



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణలో కులగణన సర్వే చారిత్రాత్మకమని.. ఈ సర్వే దేశానికి ఆదర్శంగా నిలిచిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణలో నిర్వహించిన కుల గణన సర్వేపై సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఢిల్లీలోని ఇందిరా భవన్?లో దేశవ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎంపీలకు గురువారం (జూలై 24) పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, ఎంపీలు, తదితర ముఖ్య నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ..

వివరాలు 2లో..

## ఎయిరిండియాకు డీజీసీఏ నాలుగు షోకాజ్ నోటీసులు

- విమానాల్లో భద్రత, సిబ్బంది వ్యవహారాలపై కఠినంగా వ్యవహరిస్తోన్న డీజీసీఏ
- ఇందులో భాగంగా ఎయిరిండియాకు నాలుగు నోటీసులు
- గత ఆరు నెలల కాలంలో తొమ్మిది నోటీసులు ఇచ్చినట్లు వెల్లడించిన పౌరవిమానయాన శాఖ




**హైదరాబాద్ పెన్ పవర్:** విమాన ప్రయాణాల్లో భద్రత, సిబ్బంది వ్యవహారాలపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) కఠినంగా వ్యవహరిస్తోంది. అహ్మదాబాద్‌లో ఎయిరిం డియా విమాన ప్రమాదం జరిగిన అనంతరం డీజీసీఏ కీలక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఎయిరిండి యాకు తా జాగా నాలుగు నోటీసులు జారీ చేసింది. క్యాబిన్ సిబ్బంది విశ్రాంతి, శిక్షణ నిబంధనలు, నిర్వహణ కార్యకలాపాలకు సంబంధించిన ఉల్లంఘనలు జరిగినట్లు ఎయిరిండియా అంగీకరించినట్లు సమాచారం.

వివరాలు 2లో..

## భారత్-బ్రిటన్ మధ్య చారిత్రక ఒప్పందం... సంతకాలు చేసిన ఇరుదేశాలు

- స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి సంబంధించి కీలక పరిణామం
- మోదీ, కీర్ స్టార్మర్ సమక్షంలో సంతకాలు చేసిన వాణిజ్య శాఖల మంత్రులు
- ఇరు దేశాల మధ్య 34 బిలియన్ డాలర్ల వాణిజ్యం జరుగుతుందని అంచనా



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత్, బ్రిటన్ దేశాలు చారిత్రాత్మక ఒప్పం దంపై సంతకాలు చేశాయి. ఇరు దేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి సంబం ధించి ఈ కీలక పరిణామం చోటు చేసుకుం ది. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ సమక్షంలో ఇరుదేశాల వాణిజ్య శాఖ మంత్రులు ఈ ఒప్పందాలపై సంతకాలు చేశారు.

వివరాలు 2లో..

## బంగాళాఖాతంలో అల్పపీడనం... మరింత బలపడే అవకాశం

- ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం
- రాగల 24 గంటల్లో మరింత బలపడుతుందన్న ఐఎండీ అమరావతి విభాగం
- ఉత్తరాంధ్రలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయన్న ఐఎండీ

**హైదరాబాద్ పెన్ పవర్:** ఉత్తర బంగాళాఖాతంలో ఈ ఉదయం అల్పపీడనం ఏర్పడిందని భారత వాతావరణ సంస్థ (ఐఎండీ) అమరావతి విభాగం వెల్లడిం చింది. దీనికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం కూడా కొనసాగుతోందని తెలిపింది. రాగల 24 గంటల్లో

వివరాలు 2లో..



## పుట్టినరోజు.. కేసీఆర్‌కు పాదాభివందనం చేసి ఆశీర్వాదం తీసుకున్న కేటీఆర్

- భార్య, కుమారుడితో కలిసి ఎర్రవెల్లి ఫామ్ హౌస్‌కు వెళ్లిన కేటీఆర్
- తల్లిదండ్రుల పాదాలకు నమస్కరించి ఆశీర్వాదం తీసుకున్న కేటీఆర్
- సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారిన వీడియో
- అంతకుముందు తెలంగాణ భవన్‌లో పుట్టినరోజు వేడుకలు
- కేటీఆర్ 'సీఎం.. సీఎం' అంటూ కార్యకర్తల నినాదాలు

**హైదరాబాద్ పెన్ పవర్:** తన జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తన తండ్రి, పార్టీ అధినేత కేసీఆర్ ఆశీర్వాదం తీసుకున్నారు. భార్య శైలిమ, కుమారుడు హిమాన్షుతో కలిసి ఎర్రవెల్లి ఫామ్ హౌస్ చేరుకున్న కేటీఆర్ తన తల్లిదండ్రులకు పాదాభివందనం చేశారు. శైలిమ కూడా అత్తమామల పాదాలకు నమస్కరించారు. ఈ సందర్భంగా కేసీఆర్ దంపతులు కుమారుడికి జన్మదినం శుభాకాంక్షలు తెలిపారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని వారు దీవించారు. కేసీఆర్ దంపతులకు కేటీఆర్ దంపతులు పాదాభివందనం చేసిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్?గా మారింది.

**సీఎం సీఎం అంటూ నినాదాలు**



తెలంగాణ భవన్‌లో కేటీఆర్ జన్మదినం వేడుకలు ఘనంగా జరిగాయి. పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య కేటీఆర్ కేక్ కట్ చేశారు. వివిధ జిల్లాల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు తెలంగాణ భవన్‌కు తరలి వచ్చి కేటీఆర్‌కు

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# పవన్ సర్వేలో అదే తేలిందా? ఇలాగయితే కష్టమేనా?

జనసేన అధినేత పవన్ కల్యాణ్ వచ్చే నెల నుంచి పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టనున్నారు. పదవులపైన కూడా క్లారిటీ ఇచ్చే అవకాశముంది. పార్టీ పదవులతో పాటు నామినేటెడ్ పదవుల విషయంలోనూ జనసేనాని కొంత కసరత్తులు చేస్తున్నట్లు సమాచారం. ఇన్నాళ్లూ సినిమా షూటింగ్ లలో బిజీగా ఉన్న పవన్ కల్యాణ్ ఇక పార్టీకి 2014 నాటి హైప్ తెచ్చే ప్రయత్నంలో ఉన్నారట. ఇందుకోసం అనేక నియోజకవర్గాల్లో సర్వేలు కూడా చేయిస్తున్నారు. తమకు పట్టున్న జిల్లాల్లో కొంత పార్టీని మరింత బలోపేతం చేసిన తర్వాత మిగిలిన నియోజకవర్గాలకు పార్టీని విస్తరించేందుకు ఆయన ప్రయత్నిస్తున్నారని చెబుతున్నారు. పవన్ కల్యాణ్ తన ఇమేజ్ ఏ మాత్రం తగ్గకుండా చేస్తున్న ప్రయత్నాలు క్షేత్రస్థాయికి తీసుకెళ్లాలన్న ప్రయత్నంలో ఉన్నారు.

**ప్రభుత్వ నిర్ణయాలను...**

అవసరమైతే ప్రభుత్వ నిర్ణయాలను వ్యతిరేకించడానికి కూడా సిద్ధమయినట్లు కనిపిస్తుంది. ఇటీవల మీడియాలకు ఇంటర్వ్యూలు ఇస్తూ కూటమిలో అన్ని పార్టీలు సమన్వయంతో కలసి పనిచేస్తున్నాయని చెప్పిన పవన్ కల్యాణ్ రాజధాని అమరావతి భూములు అదనంగా సేకరించే విషయంలో మాత్రం తన అభిప్రాయాన్ని కుండబద్దలు కొట్టేశారు. రాజధానికి అదనపు భూమిని ఇవ్వడంలో బలవంతం ఏమీ లేదని, ఇష్టపూర్వకంగా ఇస్తేనే ప్రభుత్వం తీసుకుంటుందని, బలవంతంగా మాత్రం తీసుకోదని ప్రభుత్వం తరుపున చెప్పారంటే ఆయన అదనపు భూ సేకరణను వ్యతిరేకించినట్లే కనపడుతుంది. రాజధాని రైతుల్లో నెలకొన్న అసంతృప్తిని ఆయన గమనించి ఈ వ్యాఖ్యలు చేసినట్లు కనిపిస్తుంది.

**ఎమ్మెల్యేలపై ఉన్న వ్యతిరేకతను...**

జనసేన ఎమ్మెల్యేలతో పాటు కూటమి పార్టీల్లోని ఎమ్మెల్యేలపై ఉన్న వ్యతిరేకతను కూడా ఆయన పసిగట్టినట్లు సమాచారం. స్థానికంగా సమస్యలను పరిష్కరించలేకపోతుండటంతో నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యేల పనితీరు పట్ల అసంతృప్తిగా ఉన్నారని తెలిసింది. జనసేనకు చెందిన ఇరవై మంది ఎమ్మెల్యేల్లో దాదాపు పదిహేను మంది ఎమ్మెల్యేలపై అసంతృప్తి ఉన్నట్లు సర్వే ద్వారా తేలడంతో వారిని పిలిచి క్లాస్ పీకేందుకు సిద్ధమయ్యారని చెబుతున్నారు. త్వరలోనే ఎమ్మెల్యేలతో సమావేశం నిర్వహించి రానున్న నాలుగేళ్ల పాటు కష్టపడి పనిచేసి మంచి మార్కులు తెచ్చుకోకపోతే వచ్చే ఎన్నికల్లో టిక్కెట్లు దక్కవన్న హెచ్చరికలు కూడా పవన్ జారీ చేసే అవకాశముందని తెలిసింది. మొత్తం మీద ఆగస్టు నెలలో ఎమ్మెల్యేలకు పవన్ కల్యాణ్ సీరియస్ గానే వార్నింగ్ ఇచ్చే అవకాశముంది.

# ప్రియాంక గాంధీతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ

- మొదటి పేజీ తరువాయి

తాము అండగా ఉంటామని ప్రియాంక గాంధీ హామీ ఇచ్చారు. ప్రియాంక గాంధీతో కలిసిన ఫొటోను రేవంత్ రెడ్డి 'ఎక్స్' వేదికగా షేర్ చేశారు. మోదీ పుట్టుకతో బీసీ కాదు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పుట్టుకతో బీసీ కాదని రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణలో చేపట్టిన సామాజిక, ఆర్థిక, రాజకీయ, కుటుంబ సర్వే విధానంపై కాంగ్రెస్ పార్టీ ఎంపీలకు ఆయన ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కులగణన సర్వే దేశానికి దిక్సూచిలా నిలుస్తుందని అన్నారు. ఈ సర్వేపై కొన్ని వర్గాల నుంచి అభ్యంతరం వచ్చిందని, పరిస్థితులను బట్టి ముందుకు సాగాలని చెప్పి వారిని ఒప్పించామని తెలిపారు. నరేంద్ర మోదీ బీసీల కోసం ఏమీ చేయరని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ మాత్రమే బీసీల కోసం అన్ని త్యాగాలను చేస్తోందని అన్నారు.

## 2 లక్షల మందితో డోర్ టు డోర్ సర్వే.. 50 రోజులు ఎవరి జనాభా ఎంతో తేల్చాం

- మొదటి పేజీ తరువాయి

అధికారంలోకి వస్తే కుల గణన నిర్వహిస్తామని ఎన్నికల సందర్భంగా రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని.. ఆయన ఇచ్చిన మాట ప్రకారం పవర్?లోకి రాగానే కులగణన చేశామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో డోర్ టు డోర్ తిరిగి జనాభాను లెక్కించామని తెలిపారు. దాదాపు రెండు లక్షల మంది సిబ్బందితో 50 రోజుల్లో కులగణన సర్వే విజయవంతంగా నిర్వహించి.. ఎవరి జనాభా ఎంతో తేల్చామని చెప్పారు. పకడ్బందీగా సర్వే చేయించి డిజిటలైజ్ చేశామన్నారు. డేటా ఎంట్రీని ఎన్యుమరేటరే దగ్గరుండి చేయించారని.. ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్త పడ్డామన్నారు. అనంతరం కుల గణన నివేదికను అసెంబ్లీలో చర్చించి ఆమోదం తెలిపామన్నారు. ఈ సర్వే ప్రకారం ఓబీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయాల్లో 42 శాతం

రిజర్వేషన్లు ఇవ్వాలని నిర్ణయించామని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు ఉద్దేశించిన రెండు బిల్లులకు అసెంబ్లీలో ఆమోదం తెలిపి కేంద్ర ప్రభుత్వానికి పంపించామని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కల్పించాలని ఉద్దేశించిన ఆర్డినెన్స్?ను ఇప్పటికే గవర్నర్?కు పంపించామని చెప్పారు. విస్తృత సంప్రదింపులతో క్యాస్ట్ సర్వే పూర్తి చేయగలిగామన్నారు భట్టి.

## బీసీ రిజర్వేషన్ల వ్యవహారంలో కీలక పరిణామం!

- మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ పరిస్థితుల్లో గవర్నర్ ఆర్డినెన్స్‌ను కేంద్రానికి పంపించడం చర్చనీయాంశంగా మారింది. తెలంగాణలో సెప్టెంబరు 30లోగా స్థానిక ఎన్నికలు జరపాలని ఎన్నికల సంఘానికి హైకోర్టు ఆదేశాలు ఇచ్చిన సంగతి తెలిసిందే.

## పుట్టినరోజు.. కేసీఆర్‌కు పాదాభివందనం చేసి ఆశీర్వాదం తీసుకున్న కేటీఆర్

- మొదటి పేజీ తరువాయి

శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు కేటీఆర్ కారు దిగి తెలంగాణ భవన్‌లోకి వెళ్లే సమయంలో అభిమానులు, కార్యకర్తలు 'సీఎం.. సీఎం' అంటూ నినాదాలు చేశారు.

## ఎయిరిండియాకు డీజీసీఏ నాలుగు షోకాజ్ నోటీసులు

- మొదటి పేజీ తరువాయి

భద్రతా ఉల్లంఘనలకు సంబంధించి గత ఆరు నెలల్లో ఎయిరిండియాకు డీజీసీఏ తొమ్మిది షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు పౌర విమానయాన శాఖ ఇటీవల రాజ్యసభకు తెలియజేసింది. ఉల్లంఘనలకు సంబంధించి తగిన చర్యలు తీసుకున్నట్లు వెల్లడించింది.

## ఇలాంటి సినిమాలకా మీరు సాయం చేసేది?: చంద్రబాబు, రేవంత్ రెడ్డిపై సీపీఐ నారాయణ ఫైర్

- మొదటి పేజీ తరువాయి

గురించి లక్షలాది మంది విద్యార్థులు ఎలా ప్రభావితం అవుతారు, ఎంత బాధపడతారు అనేది చూపించారు. ఒక సందేశాత్మక కోణంలో ఆ చిత్రాన్ని తీశారు. ఆ సినిమా ప్రివ్యూ చూశాను. నాకే ప్రభుత్వ సహాయం అక్కర్లేదని నారాయణమూర్తి అంటున్నాడు. అలాంటి నారాయణమూర్తిని చూసి సిగ్గుతెచ్చుకోవాలి.

కోట్ల రూపాయలతో సినిమాలు తీసేవాళ్లకు మీరు రాయితీలు ఇస్తారా? ఏపీ ముఖ్యమంత్రి కానీ, తెలంగాణ ముఖ్యమంత్రి కానీ... పవన్ కల్యాణ్ సినిమాకు, పుష్ప సినిమాకు, బాహుబలి సినిమాకు... ఇలాంటి వాటికి రాయితీ ఇవ్వడం ఏంటి? టికెట్ రేట్లు పెంచుకోమనడం, బ్లాక్ లో అమ్ముకోమనడం ఏంటి? ఇది దివాలాకోరు రాజకీయం తప్ప ఇంకోటి కాదు. ఇటువంటి పనులను ప్రజలు అసహ్యించుకుంటారు. ఈ సినిమాల్లో ఏవైనా సందేశం ఇచ్చారా? అటు, సందేశాత్మక చిత్రాలకేమో మీరు సాయం చేయడంలేదు... ఎర్రచందనం అమ్ముకోండి, బ్లాక్ మనీ చేసుకోండి, క్రైమ్ చేసుకోండి, కొట్టుకోండి, చంపుకోండి అంటూ హింసాత్మకంగా సాగే సినిమాలకు మీరు రాయితీలు ఇస్తున్నారు%ూ% సమాజానికి ఉపయోగపడే సినిమాలకు మాత్రం మీరు రాయితీలు ఇవ్వడంలేదు... ఇంతకంటే దివాలాకోరు రాజకీయం ఉంటుందా?" అని దుయ్యబట్టారు.

## దేశంలోనే అత్యుత్తమంగా మంగళగిరి జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కు!

- మొదటి పేజీ తరువాయి

ప్రపంచస్థాయి శిక్షణ అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. దేశంలో టాప్ 20 ఆభరణాల తయారీసంస్థలు మంగళగిరి పార్కులో తయారీ యూనిట్లు, రిటైల్ షాపులు స్థాపించేలా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ఉడిపిలోని ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ జెమ్స్ అండ్ జ్యుయలరీ (ఐఐజీజే) పనితీరును అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. దీనిపై స్కిల్ డెవలప్ మెంట్ సీఈవో గణేశ్ కుమార్ స్పందిస్తూ త్వరలో ఏర్పాటుచేసే కామన్ ఫెసిలిటీ సెంటర్ మరియు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ద్వారా ప్రతిఏటా 4 వేలమందికి అధునాతన ఆభరణాల తయారీలో శిక్షణ ఇచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. పార్కులో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీఈఓ), కామన్ ఫెసిలిటీ సెంటర్ (సీఎఫ్ సీ), ఇండస్ట్రియల్ జోన్, కమర్షియల్ అండ్ రిటైల్ జోన్, మ్యానుఫాక్చరింగ్ జోన్, రెసిడెన్షియల్ జోన్, ఇన్ ఫ్రా జోన్ అంతర్భాగాలు ఉంటాయని తెలిపారు. మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... మంగళగిరిలో యువతకు నైపుణ్యశిక్షణ అందించే మోడల్ కెరీర్ సెంటర్ (ఎంసీసీ) కూడా త్వరితగతిన ఏర్పాటు చెయ్యాలని అన్నారు. ఎంసీసీ ద్వారా కెరీర్ కోచింగ్, జాబ్ మ్యాచింగ్, స్కిల్ అప్ గ్రేడేషన్, ఎంప్లాయర్ ఎంగేజ్ మెంట్ చేపట్టాలని అన్నారు.

మంగళగిరిలో ఇప్పటివరకు చేపట్టిన 3 జాబ్ ఫెయిర్లకు 1,170మంది యువకులు హాజరుకాగా, 453 మందికి ఉద్యోగాలు లభించాయని అధికారులు తెలిపారు. దీనిపై లోకేశ్ స్పందిస్తూ... ఇకపై ప్రతినెలా జాబ్ ఫెయిర్ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని, యువతకు నూరుశాతం ఉద్యోగాలు కల్పించే లక్ష్యంతో పనిచేయాలని ఆదేశించారు.

## భారత్-బ్రిటన్ మధ్య చారిత్రక ఒప్పందం... సంతకాలు చేసిన ఇరుదేశాలు

- మొదటి పేజీ తరువాయి

దీని ద్వారా భారత్ – బ్రిటన్ ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం కావడంతో పాటు ఇరు దేశాల మధ్య ప్రతి సంవత్సరం 34 బిలియన్ డాలర్ల వాణిజ్యం జరుగుతుందని అంచనాలు ఉన్నాయి.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 4 రోజుల విదేశీ పర్యటనలో భాగంగా బ్రిటన్ చేరుకున్నారు. లండన్ విమానాశ్రయంలో

ఆయనకు ఘన స్వాగతం లభించింది. యూకేలో ఆయన రెండు రోజులు పర్యటిస్తారు. జులై 25, 26 తేదీల్లో మాల్దీవులలో పర్యటిస్తారు.

## బంగాళాఖాతంలో అల్పపీడనం... మరింత బలపడే అవకాశం

- మొదటి పేజీ తరువాయి

ఈ అల్పపీడనం మరింత బలపడే అవకాశాలున్నాయని పేర్కొంది. ఇది పశ్చిమ వాయవ్య దిశగా కదులుతూ పశ్చిమ బెంగాల్, దానికి అనుకుని ఉన్న ఉత్తర ఒడిశా తీరాల వైపు కదిలే సూచనలు ఉన్నాయని వివరించింది. కాగా, ఈ అల్పపీడనంపై ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) అప్ డేట్ ఇచ్చింది. దీని ప్రభావంతో ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

## కాలధర్మం చెందాక వీలునామాతో తిరుమల శ్రీవారికి కోట్ల రూపాయల భారీ విరాళం

**టీటీడీకి చెందేలా వీలునామా రాసిన ఐఆర్ఎస్ అధికారి వైవీఎస్ఎస్ భాస్కర్ రావు**

**రూ. 3 కోట్ల నివాస గృహం, రూ. 66 లక్షల నగదు టీటీడీకి చెందేలా వీలునామా**

**టీటీడీకి ఆస్తి పత్రాలు, చెక్కులను అందించిన ట్రస్టీలు**

హైదరాబాద్‌కు చెందిన ఐఆర్ఎస్ అధికారి వైవీఎస్ఎస్ భాస్కర్ రావుకు చెందిన రూ. 3 కోట్లకు పైగా ఆస్తి, నగదును ట్రస్టీలు తిరుమల తిరుపతి దేవస్థానంకు అందించారు. వైవీఎస్ఎస్ భాస్కర్ రావు ఇటీవల కన్నుమూశారు.ఆయన చివరి కోరిక మేరకు ట్రస్టీలు తిరుమల శ్రీవారికి భారీ విరాళం అందజేశారు. భాస్కర్ రావు మరణానంతరం తన ఆస్తులను వీలునామా ద్వారా తిరుమల తిరుపతి దేవస్థానానికి అందేలా ఏర్పాటు చేశారు.ఈ మేరకు ట్రస్టీలు ఎం. దేవరాజ్ రెడ్డి, సత్యనారాయణ, లోకనాథ్ వీలునామాకు సంబంధించిన పత్రాలను తిరుమల తిరుపతి దేవస్థానానికి అందజేశారు. రూ. 3 కోట్ల విలువైన నివాస గృహంతో పాటు రూ. 66 లక్షలను విరాళంగా ప్రకటిస్తూ భాస్కర్ రావు వీలునామా రాశారు. వనస్థలిపురంలో 'ఆనంద నిలయం' పేరుతో ఉన్న 3,500 చదరపు అడుగుల విస్తీర్ణంలోని భవనాన్ని ఆధ్యాత్మిక కార్యకలాపాల కోసం వినియోగించాలన్న ఉద్దేశంతో టీటీడీకి విరాళంగా ఇస్తున్నట్లు వీలునామాలో పేర్కొన్నారు.బ్యాంకులో దాచుకున్న డబ్బులో టీటీడీ అన్నప్రసాదం ట్రస్టుకు రూ. 36 లక్షలు, సర్వశ్రేయాస్, వేదపరిరక్షణ, గో సంరక్షణ, విద్యాదాన, శ్రీవాణి ట్రస్టులకు రూ. 6 లక్షల చొప్పున విరాళంగా ఇవ్వాలని ఆయన తన వీలునామాలో పేర్కొన్నారు. భాస్కర్ రావు చివరి కోరిక మేరకు ట్రస్టీలు టీటీడీకి చెందాల్సిన ఆస్తి పత్రాలు, చెక్కులను తిరుమల తిరుపతి దేవస్థానం అదనపు ఈవో వెంకయ్య చౌదరికి అందజేశారు.

## దామనపల్లి పంచాయతీలో పశువైద్య శిబిరం

- మినీ గోకులాలు,నీటి తొట్టెలు పరిశీలన




**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై 24:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం దామనపల్లి పంచాయతీ పరిధిలో పశువైద్య సేవల పరంగా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. కట్టుపల్లి గ్రామంలో మేకలకు, గొర్రెలకు విరోచనాలు సంభవించాయి, వైద్య శిబిరం ఏర్పాటు చేయమని మండల పశు వైద్యాధికారి డాక్టర్ లోకుల రమేష్ ను సంప్రదించగా గురువారం కట్టుపల్లి గ్రామంలో పశువైద్యాధికారి డాక్టర్ లోకుల రమేష్ ఆధ్వర్యంలో పశువైద్య శిబిరం నిర్వహించగా,గ్రామ రైతులు హాజరయ్యారు.ఈ శిబిరంలో 20 మేకలు, 15 గొర్రెలు, 8 ఆవులకు వైద్య సేవలు అందించబడినాయి. అలాగే గ్రామంలో ఉన్న 85 మేకలు, 50 గొర్రెలకు టీకాలు వేశారు. పశుపోషకుల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం చేపడుతున్న చర్యల్లో ఇది భాగమని అధికారులు తెలిపారు.అదే రోజు పంచాయతీలో ఏర్పాటు చేసిన 13 పశు నీటి తొట్టెలు, 2 మినీ గోకులాలు పరిశీలించబడ్డాయి. వేసవిలో పశువులకు తాగునీటి కొరత లేకుండా ఉండేందుకు ఈ చర్యలు కీలకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది బాలయ్య(ఎహెచ్ఎ), జయరాజ్(ఎహెచ్ఎ), వీఆర్పీ సత్తిబాబు పాల్గొన్నారు. రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు.

## కనీస అక్షర జ్ఞానం పొందాలి

**జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ**






**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/ గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూలై 24:** జిల్లాలో వయోజన విద్యా కార్యక్రమం క్రింద శిక్షణ పొందే వారికి కనీస అక్షర జ్ఞానం ఉండాలని జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ అన్నారు. ఉల్లాస్ అక్షర ఆంధ్రా (ఉల్లాస్ – అండర్స్టాండింగ్ లిఫ్లాంగ్ లెర్నింగ్ ఫోర్ అల్ ఇన్ సొసైటీ)కార్యక్రమంలో భాగంగా జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జిల్లా సమన్వయ కమిటీ సమావేశం పాడేరు ఐటిడిఏ కార్యాలయంలో గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉల్లాస్ కార్యక్రమం క్రింద చదవడం, రాయడం, పుస్తకాలు నిర్వహణ, ప్రయాణ సమయంలో అసౌకర్యానికి గురికాకుండా ఉండటం, ఫోన్ లో వచ్చే సమాచారం అర్థం చేసుకోవడం వంటి కనీస పరిజ్ఞానం ఉండాలని, అక్షర ఆంధ్ర కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసి విజయవంతం చేయాలన్నారు. ఉల్లాస్ రెండవ దశలో (2024-26) 85,284 మంది నిరక్షరాస్యుల్ని ఇందులో చేర్చడం జరుగుతుందని ఆయన చెప్పారు.జిల్లా, మండల స్థాయి శిక్షణలు ఆగష్టు 8వరకు జరుగనున్నాయని అనంతరం నిరక్షరాస్యులకు బోధనా తరగతులు ప్రారంభం అవుతుందని అన్నారు. ఇందులో డ్వాక్రా మహిళా సంఘాల సభ్యులను ముందుగా తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. డ్వాక్రా సంఘాల సభ్యుల్లో చదువుకున్న వారిని బోధించడానికి వాలంటీర్లుగా వినియోగించాలని ఆయన సూచించారు.ఒకరు పదిమందికి మాత్రమే చెప్పే విధంగా తరగతులు ఏర్పాటు చేయాలన్నారు. మండల స్థాయిలో విద్యాశాఖ, పంచాయతీ రాజ్,ఐసిడిఎస్ శాఖలు పర్యవేక్షణ అవసరం అన్నారు.వయోజనవిద్య ఉప సంచాలకులు ఎస్.ఎస్. వర్మ బోధనా తరగతులు సాయంత్రం ఐదు నుంచి ఏడు గంటల వరకు జరుగుతుందని ఆయన చెప్పారు. తరగతులు అంగన్వాడీ కేంద్రాలు, సామాజిక భవనాల్లో నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన చెప్పారు.కార్యక్రమంలో ఐసిడిఎస్,మెప్మా, పంచాయితీ కార్యదర్శులు, విద్యాశాఖ అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాల్సి ఉంటుందని ఆయన అన్నారు. మండలాల వారీగా నిరక్షరాస్యులను గుర్తించి నిర్వహణకు ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోని అక్షర జ్ఞానం పొందేలా అందరు సమన్వయంతో విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి పి.బ్రాహ్మజీ, డ్వామా పిడి.విద్యాసాగర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ మురళీ, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఝాన్సీ భాయ్, జిల్లా పంచాయతీ అధికారి కెపి చంద్రశేఖర్,వయోజనవిద్య నోడల్ అధికారిగంగన్న దొర, జిల్లా పౌర సంబంధాల అధికారి బాలమాన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# చింతపల్లి నియోజకవర్గం ఇవ్వాలి:మొట్టడం రాజబాబు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూలై 24:**ఘనమైన చరిత్ర కలిగిన చింతపల్లి ప్రాంతానికి నియోజకవర్గం ఇవ్వాల్సిందేనని భారత్ ఆదివాసీపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు డిమాండ్ చేసారు.ఈ ప్రాంతం క్రీస్తుశకం 600 నుండి 1572 వరకు తూర్పు చాళుక్యులు,శాతావాహనులు,కళింగ,కాకతీయ,కొండవీటి రాజులు,గొల్కొండ నవాబులు,1773లో ఫ్రెంచ్ వారు,1800 నుంచి 1947 వరకు బ్రిటిష్ పాలన జరిగింది.మద్రాస్ ప్రెసిడెన్షియల్ లో భద్రాచలం నియోజకవర్గం భద్రాచలం నుండి సాలూరు వరకు ఒకే నియోజకవర్గంగా ఉండేదని,1937లో బ్రిటీష్ హాయంలో మద్రాసు ప్రెసిడెన్షియల్ కు ఎన్నికలు జరిగితే ప్రస్తుతం కొయ్యూరు మండలం శరభన్నపాలెంకు చెందిన పనసల పెద్దుపడాల్ కాంగ్రెస్ నుండి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు.1946లో ప్రస్తుత జికె వీధి మండలం పెదవలసకు చెందిన కంకిపాటి వీరన్నపడాల్ ఎన్నికయ్యారు. అల్లూరి సీతారామరాజు మన్యంలో గూడెంని, మైదానంలో గొలుగొండని పోరాట కేంద్రాలుగా చేసుకుని పోరాడారని,స్వాతంత్ర్యం అనంతరం 1952లో గొలుగొండని నియోజకవర్గంగా,1955లో గూడెం నియోజకవర్గంగా ఏర్పాటు చేసారు.1962 లో గూడెం నియోజకవర్గం చింతపల్లి నియోజకవర్గమైంది. 1967లో గొలుగొండ నియోజకవర్గం కూడా చింతపల్లి నియోజకవర్గంలో కలిపారు.చింతపల్లి నియోజకవర్గంలో ఉన్న పాడేరు 1967లో పాడేరు నియోజకవర్గంగా ఏర్పడింది. చింతపల్లి నియోజకవర్గం,పాడేరు నియోజకవర్గాలలో గల కొన్ని మండలాలతో 2009లో పాడేరు నియోజకవర్గం ఏర్పాటయ్యింది.ప్రస్తుత పాడేరు,అరకు నియోజకవర్గాలు 1955 లో గూడెం నియోజకవర్గంలో ఉండేవి.పాడేరు జిల్లా కేంద్రంగా,అరకు జాతీయస్థాయిలో పర్యాటక కేంద్రంగా గుర్తింపు పొందగా గూడెం మాత్రం మండలంగా ఉండిపోవడం, చింతపల్లి నియోజకవర్గంలో ఉండిన పాడేరులో చింతపల్లి నియోజకవర్గాన్ని కలిపేసి ఈ ప్రాంతాన్ని పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని,1976లో కేంద్ర ప్రభుత్వం ఐటీడీఏలు ఏర్పాటు చేసేటప్పుడు చింతపల్లి ప్రాంతంలో గల సీలేరులో గానీ రింతాడలో గానీ ఐటీడీఏ ఏర్పాటు చేయాలనుకొన్నారు, కానీ ఐటీడీఏను పాడేరులో పెట్టడం జరిగిందని,గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో జిల్లాల పునర్విభజన జరుగుతున్న సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లాకు నడిబొడ్డున ఉన్న చింతపల్లి ప్రాంతంలో జిల్లా కేంద్రం ఉండాలని,ఈ ప్రాంతంలోనే అల్లూరి సీతారామరాజు మన్యం పితూరు జరిగిందని, ఆ పోరాట చరిత్రకు చిహ్నంగా చింతపల్లిలో జిల్లా కేంద్రం ఉండాలని,ఈ ప్రాంతంలో ప్రభుత్వ భూములు కూడా పుష్కలంగా ఉన్నాయని,విశాఖపట్నం విమానాశ్రయం,తుని రైల్వే స్టేషన్ లు ఈ ప్రాంతానికి దగ్గరగా ఉన్నాయని జిల్లా కేంద్రం ఏర్పాటుకు అనువైనా ప్రదేశమని ప్రభుత్వానికి తెలిపామని, చింతపల్లికి జిల్లా కేంద్రం కాదు కదా డివిజన్ కేంద్రం కూడా ఇవ్వకపోవడం దురదృష్టకరమని,ఇంత నిర్లక్ష్యం ప్రభుత్వాలకు తగదని ఆయన హితవు పలికారు.

## ఈఎమ్ఆర్ఎస్ ను ఆగస్టు 15 లోపు ప్రారంభిస్తాం - జేసి అభిషేక్ గౌడ





- ఈఎమ్ఆర్ఎస్ నిర్మాణంపై నిత్యం సమీక్షిస్తున్న జిల్లా కలెక్టర్, ప్రిన్సిపాల్ సెక్రెటరీ.
- నిధులు విడుదల ఆలస్యం, గుత్తేదారుని నిర్లక్ష్యంతోనే ఏకలవ్య నిర్మాణం జాప్యం.
- ప్రిన్సిపాల్, ఓఎస్ డి, ట్రైబల్ వెల్ఫేర్ ఏఈ వివిధ శాఖల అధికారులతో సమీక్ష.
- అల్లూరి జిల్లా జాయింట్ కలెక్టర్, ఇంచార్జ్ ఐటీడీఏ పీవో ఎం జే అభిషేక్ గౌడ.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 24.**ముంచంగిపుట్టు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ నూతన భవన సముదాయని ఆగస్టు15 తారీకు లోపు ప్రారంభిస్తామని అల్లూరి సీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్, పాడేరు ఐటిడిఏ ఇంచార్జ్ ప్రాజెక్ట్ అధికారి డాక్టర్ ఎం జె అభిషేక్ గౌడ్ తెలిపారు. గురువారం ఆయన ఆకస్మికంగా పర్యటించి నిర్మాణంలో ఉన్న ముంచంగిపుట్టు ఏకలవ్య భవనాలను పరిశీలించి, సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ.. ఆగస్టు15 లోపు ఏకలవ్య భవన నిర్మాణాలు పూర్తి చేసి పెదబయలు వైటీసీలో నుంచి పిల్లలను ముంచంగిపుట్టు మండల లబ్బూరు పరిధిలో గల నూతన భవన సముదాయములోనికి తరలిస్తామన్నారు. ఈ నేపథ్యంలోనే పాఠశాల తరలింపుపై ప్రిన్సిపాల్, ఓఎస్డి, ట్రైబల్ వెల్ఫేర్ ఏఈ సంబంధిత అధికారులతో గురువారం నిర్మాణంలో ఉన్న ఈఎమ్ఆర్ఎస్ ను సందర్శించి చర్చించమన్నారు. ముంచంగిపుట్టు ఈఎంఆర్ఎస్ కొరకు జిల్లా కలెక్టర్, ప్రిన్సిపాల్ సెక్రటరీ నిత్యం సమీక్షిస్తున్నారని తెలిపారు. ఏకలవ్య భవనాల నిర్మాణానికి ఫేస్2లో టెండర్ ప్రక్రియ పూర్తి అయిందని, భవన నిర్మాణ పనులు ప్రారంభించి త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. నిధుల విడుదల ఆలస్యం, కాంట్రాక్టర్ జాప్యం వల్ల భవనాల నిర్మాణం ఆలస్యమైందని వెల్లడించారు. ఇక ఆలస్యం ఉండదని దీని మీద పూర్తి స్థాయిలో దృష్టి సారించి నిర్మాణాలు పూర్తి చేసి ఆగస్టు 15 లోపు ప్రారంభిస్తామన్నారు. ఈ సందర్భంలో ఏకలవ్య విద్యా కమిటీ సభ్యులు జాయింట్ కలెక్టర్ తో కలిసి పెదబయలు వైటిసిలో ముంచంగిపుట్టు ఈఎంఆర్ఎస్ విద్యార్థిని విద్యార్థులా సమస్యలపై వివరిస్తూ, త్వరగా పిల్లలను ముంచంగిపుట్టులో తరలించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై జాయింట్ కలెక్టర్ స్పందిస్తూ త్వరలోనే పిల్లలకు నిర్మాణం అవుతున్న ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ భవనంలోనికి తరలిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి వి సూర్యనారాయణమూర్తి, మండల డిప్యూటీ అభివృద్ధి అధికారి చిన్నాన్న, విద్యాశాఖ అధికారి కోడా కృష్ణమూర్తి, రెవిన్యూ ఇన్స్పెక్టర్స్ రవికుమార్, భాస్కర్, ఈఎంఆర్ఎస్ ప్రిన్సిపాల్, విద్యాశాఖ సీఆర్పీలు హరి, భాస్కర్ రావు, వివిధ శాఖల సిబ్బంది, ఏకలవ్య విద్యా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# స్మార్ట్ మీటర్లపై అపోహాలు వద్దు

- స్మార్ట్ మీటర్ల వినియోగంపై అదనపు భారం ఉండదు..
- ఏపిఈపిడిసిఎల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ కె.మల్లిఖార్జున రావు...

**కురుపాం /పార్వతీపురం, పెన్ పవర్, జులై 24 :**
విద్యుత్ స్మార్ట్ మీటర్ల ఏర్పాటుపై అపోహాలు అవసరం లేదని పార్వతీపురం
ఏపిఈపిడిసిఎల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ కె.మల్లిఖార్జున రావు అన్నారు. గురువారం స్థానిక విద్యుత్ సర్కిల్ కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించడం వల్ల వినియోగదారులపై ఎలాంటి అదనపు ఛార్జీల భారం ఉండదని ఆయన స్పష్టం చేశారు. విద్యుత్ వినియోగదారుల సేవలలో పారదర్శకతను మరింతగా పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం ఆర్ డి ఎస్ ఎస్ పథకంలో భాగంగా అన్ని రాష్ట్రాలలో స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ప్రారంభించిందని తెలిపారు. అందుకు అనుగుణంగా ప్రస్తుత మీటర్ల స్థానంలో స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనకు 2021 ఫిబ్రవరిలో ఏపీఈఆర్సీ ఆమోదం తెలిపిందన్నారు. దీని ప్రకారం ప్రభుత్వ, వాణిజ్య కేటగిరీల వినియోగదారులకు వీటిని బిగించడం జరుగుతుందని చెప్పారు. వీటితోపాటు ఎక్కువ విద్యుత్ వినియోగం కలిగిన (హైవేల్యూ) గృహ వినియోగదారులకు అమర్చుతున్నామని ఆయన పేర్కొన్నారు. విద్యుత్ స్మార్ట్ మీటర్ల ప్రయోజనాలపై విద్యుత్ సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. స్మార్ట్ మీటర్ ఏర్పాటు సమయంలో వినియోగదారులు ఎటువంటి అదనపు ఛార్జీలు, విద్యుత్ సిబ్బందికి చెల్లించవలసిన అవసరం లేదని ఎస్ ఈ స్పష్టం చేశారు. విద్యుత్ బిల్లుతో పాటు నెలవారీగా ఎటువంటి వాయిదాలు వసూలు చేయమని వివరించారు. స్మార్ట్ మీటర్లు పాత మీటర్ల కంటే ఎక్కువ విద్యుత్ వినియోగాన్ని నమోదు చేయవని, వీటి కారణంగా బిల్లులు పెరిగే ప్రసక్తే లేదని ఉద్ఘాటించారు. స్మార్ట్ మీటర్ల వల్ల బిల్లు అధికంగా వస్తుందనే ఆందోళన పడొద్దని కోరారు. పాత మీటర్లతో పోలిస్తే స్మార్ట్ మీటర్ల ద్వారా బిల్లులో పారదర్శకత పెరుగుతుందని ఎస్ ఈ పేర్కొన్నారు.
స్మార్ట్ మీటర్ వినియోగదారుడు యాప్ ద్వారా రోజంతా కనెక్ట్ అయి ఉంటారని, ఫలితంగా వినియోగదారులు తమ వినియోగాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చని చెప్పారు. పైగా అధిక వినియోగాన్ని నియంత్రించుకుంటూ విద్యుత్ బిల్లులను తగ్గించుకొనేందుకు స్మార్ట్ మీటర్లు సహకరిస్తాయని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీఈఆర్సీ) నిర్ణయించిన టారీఫ్ ప్రకారమే విద్యుత్ బిల్లులు వసూలు చేస్తామని తెలిపారు. బిల్లు వివరాలను నేరుగా వినియోగదారుని మొబైల్ కు చేర వేస్తామన్నారు.ఇ -బిల్ లో వినియోగదారుడు వినియోగించిన యూనిట్లు, వాటికి చెల్లించవలసిన ఛార్జీలు మొదలైన వివరాలు సవివరంగా తెలియ చేస్తామన్నారు. విద్యుత్ వినియోగం, ఖర్చుపై పూర్తి నియంత్రణ వినియోగదారుల చేతుల్లో ఉండటం వలన విద్యుత్ వినియోగాన్ని మెరుగ్గా ప్లాన్ చేయడంలో స్మార్ట్ మీటర్లు వినియోగదారులకు సహాయకరిస్తాయని వివరించారు.
విద్యుత్ టోల్ ఫ్రీ నెంబర్ 1912
విద్యుత్ వినియోగదారుడికి స్మార్ట్ మీటర్ ఏర్పాటుకు సంబంధించిన సందేహాలు- సూచనలు నివృత్తి కొరకు వినియోగదారులు టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు సంప్రదించవచ్చునని ఏపిఈ పిడిసిఎల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ కె.మల్లిఖార్జున రావు తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఏపిఈ పిడిసిఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఆపరేషన్) కె. గోపాలరావు నాయుడు పాల్గొన్నారు.



# జి.కోడూరు క్వారీ రద్దు కోసం రైతుల దీక్షలు

- రెండో రోజుకి చేరిన నిరాహార దీక్షలు



**నర్సీపట్నం, పెన్ పవర్ ( జూలై 24) :**
అనకాపల్లిజిల్లా మాకవరపాలెం మండలంలోని జి.కోడూరు, సర్వే నెంబర్ 332లో కొనసాగుతున్న రాళ్ల క్వారీని రద్దు చేయాలంటూ దళిత రైతులు, దళిత సంఘాలు, ప్రజా సంఘాలు నర్సీపట్నం ఆర్డీఓ కార్యాలయం వద్ద చేపట్టిన నిరాహార దీక్ష గురువారం రెండో రోజుకు చేరుకుంది. ఈ దీక్షలో పెద్ద సంఖ్యలో రైతులు, స్థానికులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు. క్వారీ కార్యకలాపాల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో గాలి మరియు శబ్ద కాలుష్యం పెరిగిందని, నీటి వనరులు కలుషితమయ్యాయని ఆందోళనకారులు ఆరోపించారు. వ్యవసాయ భూములకు నష్టం వాటిల్లిందని, పంటల దిగుబడి తగ్గిందని, ఈ రాళ్లు దుమ్ము వల్ల పశువులకు నష్టం జరుగుతుంది. మనసుల ప్రాణాలు కూడా నష్టం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆరోగ్యపరంగా తీవ్ర ప్రభావం పడుతోందని గ్రామస్తులు తెలిపారు. క్వారీని రద్దు చేయండి, దళితులకు న్యాయం చేయండి, మా భూములను కాపాడండి అనే నినాదాలతో ఆందోళనకారులు నిరసన తెలిపారు. క్వారీ అనుమతులు మంజూరు ప్రక్రియలో పారదర్శకత లేకుండా పర్యావరణ నిబంధనలు ఉల్లంఘించారని నాయకులు పేర్కొన్నారు. క్వారీ రద్దుతో పాటు, నష్టపరిహారం అందించాలని, భవిష్యత్తులో ఇలాంటి అనుమతులు ఇచ్చే ముందు రైతుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. డిమాండ్లు నెరవేర్చకపోతే జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద దీక్షకు దిగుతామని హెచ్చరించారు.
ప్రస్తుతం ఈ ఆందోళన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అధికారులు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనే అంశంపై ఉత్కంఠ నెలకొంది. ఈ కార్యక్రమంలో ఆలిండియా బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బహుజన బొట్టా నాగరాజు, బహుజన నాయకులు మట్ల చంటిబాబు , సామాజిక ఉద్యమ నేత శివ నారాయణ రాజు, కెవిపిఎస్ జిల్లా నాయకులు చిరంజీవి, బాధిత రైతుల సంఘం నాయకులు అప్పారావు, లోవరాజు, గణేష్, పెంటయ్య, సతీష్, కాంగ్రెస్ నాయకులు బొంతు రమణ తదితరులు.

## సమస్యల పరిష్కరం లో నాయకులు ముందడుగు



**గాజువాక :పెన్ పవర్ ,జూలై 24**
జి వి యం సి 69 వ వార్డు చుక్క వాన పాలెం రోడ్డు మార్గంలో యాక్సిడెంట్ ఎక్కువ అవుతున్నాయని కూటమి ప్రభుత్వం స్థానిక నాయకుడు ముత్యాలు నాయుడు కి గ్రామ ప్రజలు వివరించగా వెంటనే స్పందించి తన సొంత నిధులుతో రోడ్డు మార్గంలో స్పీడ్ బ్రేకర్లు,రోడ్డు మరమతులు చేయించారు . ప్రజా సమస్యలు పై చర్యలు తీసుకున్న ప్రజా ప్రతినిధులు కు వార్డ్ ప్రజలు తమ ధన్యవాదాలు తెలిపారు .

# కాలభైరవ స్వామికి అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు

**గాజువాకపెన్ పవర్ ,జూలై 24**
జీవీఎంసీ 65వ వార్డు పరిధి వాంబే కాలనీ ప్రాంతంలో ఉన్న గరుడాద్రి కొండపై శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో అమావాస్య పురస్కరించుకొని ఆలయ కమిటీ ప్రతినిధుల ఆధ్వర్యంలో కాలభైరవ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో జరిగిన ఈ ప్రత్యేక పూజా కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తుల పాల్గొని కాలభైరవ స్వామికి అభిషేకాలు పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ బహుళ అమావాస్య సందర్భంగా కాలభైరవ స్వామికి సందర్భంగా ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించడం జరిగినది అని తెలిపారు. ఆషాడ మాసం బహుళ అమావాస్య సందర్భంగా పునరాశి నక్షత్రం పూర్వం రాజులు రాజేష్ శ్యామల హెూమాలు ఎంత ప్రతిష్టతిగా నిర్వహించేవారు కాశీలో విశ్వేశ్వర స్వామి, శ్రీశైలంలో మల్లికార్జున స్వామి, ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించేవారు అని అంతటి ప్రతిష్టాత్మకంగా నిర్వహించే అమావాస్య ఈరోజు కాలభైరవ స్వామికి ఎంతో ఇష్టమైన రోజు అమావాస్యని చెప్పేరు.



అమావాస్యలలో ఎంతో శక్తివంతమైనదిగా మన పెద్దలు చెబుతారని అన్నారు. ఇంతటి శక్తివంతమైన ప్రాముఖ్యత కలిగిన అమావాస్యలో కాలభైరవ స్వామిని దర్శించుకుని పూజిస్తే వారి అనుకున్న కోరికలు తీరుతాయని ప్రజల విశ్వసిస్తారు అన్నారు. అనంతరం పూజకు విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు సమర్పించారు. మీ యొక్క పూజా కార్యక్రమం రాఘవేంద్ర శర్మ సారిద్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలలో ఆలయ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాలుగొన్నారు .

## ప్రజల ఆశావాదాన్ని ఆసరాగా తీసుకొని

**మోసం చేసిన నాయకుడు చంద్ర బాబు నాయుడు కె.కె రాజు**





**విశాఖ ఉత్తరం, పెన్ పవర్, జూలై 24 :**
విశాఖ ఉత్తర నియోజకవర్గ స్థాయి 'బాబు ష్యూరిటీ – మోసం గ్యారెంటీ' అనే కార్యక్రమం 43 వ వార్డు వేదిక ఫంక్షన్ హాల్ లో 43 వ నాయకులు దుప్పలపూడి శ్రీనివాస్, జక్కంపూ డి సత్యనారాయణ, ఆడారి పారుపల్లి రవి గార్ల ఆధ్వర్యంలోజరిగింది.ముఖ్య అతిథిగా విశాఖ జిల్లా వైస్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,విశాఖ ఉత్త ర నియోజకవర్గ సమన్వయ కర్త కె.కె.రాజు పాల్గొన్నారు,ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లా డుతూ,ప్రజల ఆశావాదాన్ని ఆసరాగా తీసుకొని ప్రజలను మోసం చేసిన నాయకుడు చంద్ర బాబు నాయుడు అని మండిపడ్డారు
అధికారం కోసం అమలకు సాధ్యం కానీ హామీ లు ఇచ్చి చంద్రబాబు అన్ని వర్గాలకు మోసం చేశారని మండిపడ్డారు.వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు రైతులు, మహిళల సంక్షేమానికి నిరంత రం పాటుపడ్డారని చంద్రబాబు ఎన్నికల్లో అబ ద్ధం హామీలతో ప్రజలు మోసం చేశారని అన్నా రుఎన్నికలు జరిగి సుమారు ఏడాదిన్నర గడు స్తున్నా ప్రజా సంక్షేమానికి సంబంధించిన పథకాలు ఏవి అమలు చేయకపోవడంతో ప్రజలు కూటమి ప్రభుత్వం పై తీవ్ర నిరాశ తో ఉన్నారని అబద్ధ హామీలపై కుటమి ప్రభుత్వా నాయకులను ప్రశ్నించాలని పిలుపునిచ్చారు
ఈ సందర్భంగా ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై వార్డులో ప్రతి ఇంటికి వెళ్లి చంద్రబాబు ఇచ్చిన హామీలు, చేసిన మోసాలు ప్రజలకు వివరిం చాలని అన్నారుఅనంతరం 2024 ఎన్నికల్లో కూటమి నాయకులు ప్రజలకు ఇచ్చిన అబద్ధపు హామీలను, చంద్రబాబు చేసిన మోసాలను ప్రజలకు స్క్రీన్ మీద వీడియో రూపంలో ప వివరించి బాబు సూరిటి మోసం గ్యారెంటీ' కరపత్రంను ఆవిష్కరించారు
ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస్ గారు,43 వ వార్డు నాయకులు మహాదాస్యం గోపి, బాధ శ్రీనివాస్, పద్మశేఖర్, సూరబత్తుల తిరుపతి, రాణి, రమ, ఖాదర్, మౌనిక రెడ్డీ, సూర్యారావు, బాధ గణేష్, సతీష్, బీమారెడ్డి, భీమా, సన్యాసిరావు, కనకరావు, నర్సయ్య, మహిళా నాయకురాలు మళ్ళా శ్రీదేవి ,%శ్రీ%వార్డు నాయకులు, కార్యకర్తలు, బూత్ కన్వీనర్లు, బూత్ సభ్యులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.ద

## సీ.ఎం రిలీఫ్ ఫండ్ చెక్కులందించిన గంటా



**భీమిలి, పెన్ పవర్, జులై 24 :** ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న భీమిలి నియోజకవర్గానికి చెందిన 8 మందికి ఎంవీపీ కాలనీలోని నివాసంలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు రూ.6.14 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గురువారం అందజేశారు. 5 వార్డు బొట్టవానిపాలెంకు చెందిన నమ్మి వెంకట సాయి హేమంత్ కు రూ.1.29 లక్షలు, 6 వ వార్డు పీఎం పాలెంకు చెందిన మొజ్జాడ ఇందిరకు రూ.1.17 లక్షలు, ధూళిపూడి ఆంజనేయులకు రూ. 80 వేలు, కొరజంగి సూరిబాబుకు రూ. 75 వేలు, పద్మనాభం మండలం మద్ది గ్రామానికి చెందిన బుగత సన్యాసినాయుడికి రూ. 84 వేలు, 8 వ వార్డు ఎన్టీఆర్ కాలనీకి చెందిన నక్క ప్రభాకర్ రావుకు రూ. 50 వేలు, ఆనందపురం మండలం పాలవలస గ్రామానికి చెందిన కొల్లి శ్రీనుకు రూ. 35 వేలు చెక్కులను ఇచ్చారు. ఆపదలో ఉన్న వారిని ప్రభుత్వం ఎప్పుడూ ఆదుకుంటుందని ఈ సందర్భంగా గంటా చెప్పారు.

# సివిల్ డిఫెన్స్ వాలంటీర్స్ బేసిక్ ట్రైనింగ్ ప్రోగ్రాం







- విపత్తులకు ధీటుగా పౌరులు సిద్ధం కావాలి
- జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూలై 24 :** విపత్తుల పట్ల నగర ప్రజలు జాగ్రత్తలు వహిం చాలని, విపత్తులకు దీటుగా పౌరులు సిద్ధంగా ఉండాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. గురువారం ఆయన 3వ జోన్ పరిధిలోని ద్వారకా నగర్ లో జీవీఎంసీ, విపత్తు నిర్వహణ ఆర్థిక నిధులతో సివిల్ డిఫెన్స్ ఆర్గనై జేషన్ సంయుక్తంగా నిర్వహించిన సివిల్ డిఫెన్స్ వాలంటీర్స్ బేసిక్ ట్రైనింగ్ ప్రోగ్రాం నకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ ఇటీవల తరచుగా ఏదో విధమైన విపత్తులు జరుగుతున్నాయని వాటిని ధీటుగా ప్రతిస్పందించి ఎదుర్కొనేం దుకు పౌరులు సిద్ధంగా ఉండే విధంగా ఈ సివిల్ డిఫెన్స్ వాలంటీర్స్ బేసిక్ ట్రైనింగ్ ప్రోగ్రాం శిక్షణలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. సివిల్ డిఫెన్స్ ఆర్గనైజేషన్ శిక్షణా శిబిరం ద్వారా 70 మంది వాలంటీర్లకు 20 రోజులు పాటు సెర్చ్%డ% రెస్క్యూ ఆపరేషన్లు, ప్రథమ చికిత్స , అగ్నిమాపక చర్య, వార్డెన్ సర్వీసెస్ కమ్యూనికేషన్ మొదలైనవి విపత్తుల సమయములో ఏ విధంగా స్పందించాలనే కార్యకలాపాలపై శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. అత్యవసర సమయాలలో స్పందించి ప్రజలను సురక్షితంగా కాపాడడంతోపాటు ప్రభుత్వ అధికారులకు కావలసిన విధంగా సహకారాన్ని అందించడా నికి ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. నగరంలోని పలు ప్రాంతాలకు చెందిన యువత , నేవీ సిబ్బంది ఈ శిబిరంలో శిక్షణ పొందారని తెలిపారు. ఈ సివిల్ డిఫెన్స్ వాలంటీర్లు కోవిడ్ 19, %వా+% పాలిమర్స్ ఆపరేష న్, సింధూర్ యొక్క బ్లాక్ అవుట్ మరియు విమాన విపత్తులకు సంబంధించి మాకు డ్రిల్ ను ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు.
ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మరియు డిప్యూటీ సివిల్ డిఫెన్స్ కంట్రోలర్ మధుసూదన్ రావు, రిటైర్డ్ డిఎం ఓహెచ్ రామారావు, ఏ డి ఎఫ్ ఓ వరప్రసాద్, పోలీస్ శాఖ అధికారులు , జీవీఎంసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 72 వార్డ్ లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం






**గాజువాక :పెన్ పవర్ ,జూలై 24**
మద్యం మాఫియాతో కోట్లాది రూపాయలు వెనకేసుకున్న వైకాపా నేతలు కటకటాలు లెక్కించాల్సిందేనని తెలుగుదేశం రాష్ట్ర అధ్యక్షుడు,ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు.జీవీఎంసీ 72వ వార్డు,చినగంట్యాడ,ఎస్సీ కోలనీ ప్రాంతాల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి సంక్షేమాన్ని తెలియజేస్తూ కరపత్రాలను పంచిపెట్టారు.అనంతరం ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ పాలనలో మార్పు తీసుకొస్తామని చెబుతూ గత ఐదేళ్లు అధికారంలో ఉన్న వైకాపా నేతలు కుట్రలు,కుతంత్రాలు విధ్వంశాలతోనే కాలం గడిపేసారని ఆరోపించారు.ప్రజలకు స్వచ్ఛమైన పాలన అందించకపోయి విధ్వంస పరమైన నిర్ణయాలు తీసుకుంటూ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేసారని ఆరోపించారు.వార్డు అధ్యక్షుడు అక్కిన లక్ష్మణరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, కార్యదర్శి కన్నారావు,రాపోలు శ్రీనివాస్,నేతలు సాలాపు రామారావు, విల్లా రామ్మోహన్ కుమార్,నాగేశ్వరరావు,విజయ్ సాయి, మాధవరావు,డివి సత్యారావుపవర్ ,యజ్ఞ, సాయి ప్రియ, కాకి స్వరూపారాణి,సంద్రాన లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ మహిళకు వాసుపల్లి రూ.10,000లు సాయం



**మాజీ ఎమ్మెల్యే దాతృత్వం పై ముస్లిం నేతల కృతజ్ఞతలు**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్ ,జులై 24. :**
మౌత్ క్యాన్సర్ తో బాధపడుతున్న మైనార్టీ మహిళకు మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ రూ. 10,000లు ఆర్థిక సాయం చేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. 36 వార్డుకు చెందిన జోహార్ బేగం గత కొన్ని నెలలుగా నోటి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారు. స్థానిక వైసీపీ నేతలు ద్వారా విషయం తెలుసుకొని వాసుపల్లి గణేష్ కుమార్ ఇంటికి వెళ్లి పరామర్శించారు. తక్షణమే సొంత నిధులతో రూ. 10,000 లను మెడికల్ ఖర్చులకు అందజేశారు. బాల్యం నుండి దక్షిణ ముస్లిం మైనారిటీలతో విడదీయరానీ బంధంగా ఏర్పడిందని, వారిలో ఒక కుటుంబ సభ్యుడిగా సహాయం అందించానని వాసుపల్లి తెలిపారు. క్యాన్సర్ వ్యాధి నుండి ధైర్యంగా ఎదుర్కొని సంపూర్ణ ఆరోగ్యంగా మళ్ళీ సాధారణ జీవితం గడపాలని వాసుపల్లి గణేష్ కుమార్ ఆమెకు భరోసా కల్పించారు. ఒక పక్క పేదరికం మరొక పక్క ప్రమాదకరమైన వ్యాధులతో బాధపడు తున్న దక్షిణ నియోజకవర్గ ప్రజలకు అన్నదమ్ము డిగా తనకి తోచిన సహాయం నిర్వరామంగా అందజేస్తున్నానని వెల్లడించారు.
ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చెన్నా జానకిరాం, వార్డు అధ్యక్షుడు మహమ్మద్ షకీల్, సౌత్ మేధావుల విభాగం అధ్యక్షుడు పిల్లా అప్పారా వు, సౌత్ వీవర్స్ వింగ్ ప్రెసిడెంట్ కాకి పద్మ, సౌత్ వాణిజ్య విభాగం అధ్యక్షులు కడియం ప్రసాద్, మాజీ ధర్మకర్త కంటుముచ్చు సాగర్, జిల్లా నాయకులు జమీల్, చెన్నా శ్రీధర్, సీనియర్ నాయకులు బంగారి సత్యం, కంచు బోయిన కిషోర్, మాధవ్, స్వప్న, శత్రువు, లియాఖత, సుబ్రహ్మణ్యం, షబ్బీర్, సయ్యద్ భాను, మహమ్మద్ సలీం, రఫీ అహ్మద్, స్మిత్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంచాయతీ శానిటైజర్స్ పనులను పర్యవేక్షించిన జిల్లా పంచాయతీ అధికారి




**హుకుంపేట పెన్ పవర్, జులై 24 :** హుకుంపేట మండల కేంద్రంలో సానిటైజేషన్ పనులను పర్యవేక్షించిన జిల్లా పంచాయతీ అధికారి కే చంద్రశేఖర రావు. అయన స్థానిక దుకాణదారులతో మాట్లాడారు. దుకాణాల ముందు చెత్తను వేయరాదని ఆయన సూచనలు ఇచ్చారు అలాగే గతంలో కూడా హెచ్చరించిన దుకాణ యజమాను తీరు మారలేదని ఆయన అన్నారు ఇకమీదట వ్యాపారులు తీరు మార్చుకోకపోతే వెయ్యి రూపాయలు జరిమానా విధిస్తామని ఆయన అన్నారు అలాగే ప్లాస్టిక్ వినియోగం పై ఉక్కు పాదం మోపుతామన్నారు. ప్లాస్టిక్ కొనుగోలు చేసిన మరియు ప్లాస్టిక్ కవర్లు అమ్మకం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ
పంచాయతీలో ప్రతి విద్యుత్ స్తంభంపై వీధి దీపాలు సక్రమంగా పనిచేసే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. అలాగే పంచాయతీ అభివృద్ధికి ప్రజల సహకారం అందించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో. ఈ పి ఆర్ డి ఒ పరమేష్ . సూపర్ రాజేష్ తదితరులు పాలుగోన్నారు

# దారెల, డింగూడ పాఠశాలను తనిఖీలు చేసిన సర్పంచ్

- విద్యార్థికి ప్రాథమిక విద్య కీలకం.
- దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి







**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 24.** మండలంలో గల దారెల పంచాయతీ డింగూడ, దారెల పాఠశాలలను సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా గురువారం సర్పంచ్ మాట్లాడుతూ.. విద్యార్థులకు పరిజ్ఞానం పెరగాలంటే ప్రాధమిక దశలోనే బాగా తార్పిదు ఇవ్వాలన్నారు. విద్యార్థులు ప్రయోజకులుగా ఎదగాలంటే ప్రాథమిక దశ లోనే క్రమశిక్షణతో కూడిన విద్య అందించాలన్నారు. ప్రతి విద్యార్థికి ప్రాథమిక విద్యా ఎంతో కీలకమని, విద్యార్థుల సామర్థ్యాలను మెరుగు పరచలన్నారు. కుమ్మరిపుట్టు పాఠశాలలో విద్యార్థులు ఎక్కుమంది ఉన్నారని, ఉపాధ్యాయ సిబ్బంది పెంచేలా చర్యలు తీసుకుంటామన్నారు. లేకుంటే ప్రత్యామ్నాయంగా డింగూడ స్కూల్ లో సరిపడా ఉపాధ్యాయులు ఉండటంతో కుమ్మరిపుట్టులో ఉన్న విద్యార్థులకు డింగూడ పాఠశాలలో పంపించే ఏర్పాటు చేయడానికి తల్లిదండ్రులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు రోజు బడికి రావాలని, కూటమి ప్రభుత్వం అన్నిరకాల సహాయం విద్యార్థులకు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, మహిళ పోలీసు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 8 7వ వార్డులో ఎలక్ట్రికల్ ఏఈ , బోండా వార్డ్ పర్యటన



**గాజువాక : పెన్ పవర్ ,జూలై 24**
జి వి యం సి 87వ వార్డు పరిధిలో ఎలక్ట్రికల్ ఏఈ వీరరాజు , రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాథం వార్డ్ పర్యటించారు . వార్డులో లో వోల్టేజ్ తో ఇబ్బంది పడుతున్న ప్రాంతాలను పరిశీలించి అక్కడ తక్షణమే కొత్త ట్రాన్స్ఫార్మర్లు వేసి సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలని , ప్రజలకు అవసరమయ్యే ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు వెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డ్ వార్డ్ అధ్యక్షుడు విజయరామరాజు, మాజీ హాస్పిటల్ కమిటీ చైర్మన్ రాజన్ రాజు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డ్రైనేజీ నిర్మాణానికి 20 లక్షలు మంజూరు చేసిన జెడ్పీ చైర్పర్సన్

- ఏనుగురాయి పంచాయతీలో 4గ్రామాలకు నిధులు కేటాయింపు.
- ఏనుగు రాయి సర్పంచ్ నరసింగరావు, ఎంపిటిసి సుబ్బలక్ష్మి.
- వైసీపీ నేత వివిఎన్ మూర్తి.





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 24.**మండలంలో గల ఏనుగు రాయి పంచాయతీలో రాలాపుట్టు, నడుమురు, జంగంసరియ, చోటాముక్కిపుట్ గ్రామాలకు ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర డ్రైనేజీలా నిర్మాణానికి జిల్లా పరిషత్ నిధులు 20 లక్షలు కేటాయించారు. ఈ నేపథ్యంలో డ్రైనేజీ నిర్మాణానికి గురువారం పంచాయతీ సర్పంచ్ నర్సింగ్ రావు, ఎంపిటిసి సుబ్బలక్ష్మి, వైసిపి నేత మూర్తి గ్రామస్తులతో కలిసి కొబ్బరికాయలు కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నాలుగు గ్రామాలలో డ్రైనేజీ వ్యవస్థ లేక రోడ్లన్నీ బురదమయంగా మారేదని, ఇప్పుడు డ్రైనేజీకి నిర్మాణం చేపడుతుండటంతో ఆ సమస్య నుండి బయటపడవచ్చు అని తెలిపారు. జెడ్పీ చైర్పర్సన్ నాలుగు గ్రామాలకు చెరో ఐదు లక్షల చొప్పున కేటాయించారని, ఆ నిధులతో ఆయా గ్రామాలకు డ్రైనేజీ సమస్య కొంతమేర తీరుతుందని హర్షం వ్యక్తం చేశారు. తమ పంచాయతీ పరిధిల గ్రామాలకు నిధులు కేటాయించి నందుకు సర్పంచ్ ఎంపీటీసీలు జెడ్పీ చైర్పర్సన్ కు గ్రామస్తుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సింహాద్రి అప్పన్న కొండపై అత్యంత వైభవంగా పునర్వసు హెూమం







**సింహాచలం, పెన్ పవర్, జూలై 24 :** శ్రీ వరాహలక్ష్మీ నృసింహస్వామివారి దేవస్థానం, సింహాచలంలో పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకొని రామాలయంలో పునర్వసు హెూమం అత్యంత వైభవంగా నిర్వహించారు. శ్రీ స్వామివారి సింహగిరి పైన గంగధార సమీపంలోని ఉప ఆలయం అయిన శ్రీ రామాలయంలో, శ్రీరాముని జన్మనక్షత్రమైన పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకొని, 24 జూలై 2025 గురువారం నాడు పునర్వసు హెూమం అత్యంత శోభాయమానంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ఆలయ కార్యనిర్వహణాధికారి వి. త్రినాథరావు ఆదేశాల మేరకు ఆలయ స్థానాచార్యులు, అర్చకస్వాములు, వేద పండితులు నాదస్వర వేదఘోషల మధ్య ఘనంగా నిర్వహించారు. హెూమం సందర్భంగా శ్రీరామ షడక్షరి పారాయణం, సంక్షిప్త రామాయణ పారాయణం ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవ కార్యక్రమంలో ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి కె. తిరుమలేశ్వరరావు, పర్యవేక్షణాధికారి త్రిమూర్తులు, పి.ఆర్.ఓ. నాయుడు, ఆలయ ఉద్యోగులు, భక్తులు, స్థానిక గ్రామ ప్రజలు పాల్గొని, తీర్థ ప్రసాదాలను స్వీకరించి శ్రీరాముని దివ్యగుణగణాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు విశేష ఆధ్యాత్మిక అనుభూతి కలిగినదిగా నిర్వాహకులు తెలిపారు.

# భద్రయ్యపేట కిడ్నీ బాధితులను ఆదుకుంటాం





- భీమిలి ఎమ్మెల్యే గంటా హామీ
- గ్రామంలో ఆర్వో ప్లాంట్ పెట్టడానికి ముందుకు వచ్చిన కంచర్ల రాంప్రసాద్

**పద్మనాభం, పెన్ పవర్, జూలై 24.** :రెడ్డిపల్లి పంచాయతీ భద్రయ్యపేట గ్రామంలోని కిడ్నీ బాధితులకు అన్ని రకాలుగా అండగా ఉంటామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరా వు హామీ ఇచ్చారు. గురువారం ఎంపీపీ స్కూల్ వద్ద కిడ్నీ బాధితులతో పాటు గ్రామస్తులతో ఆయన మాట్లాడారు. కిడ్నీ సమస్యతో బాధప డుతున్న వారు ఎప్పటి నుంచి అనారోగ్యం బారిన పడ్డారు, ఆహారపు అలవాట్లు, తాగు నీటి నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్య పరీక్షలు చేయించుకున్న వారిలో ఒక వ్యక్తికే సీరం క్రియాటినైన్ 4 కు మించి ఉందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పి.జగ దీశ్వరరావు చెప్పారు. గ్రామస్తులు తాగుతున్న నీరు నాణ్యత ప్రమాణాల స్థాయికి తగ్గట్టుగానే ఉందని.. అయినా నీటి నమూనాలను పరీక్షల నిమిత్తం రాజమండ్రి ల్యాబ్ కు పంపామని గ్రామీణ మంచినీటి సరఫరా అధికారులు ఎమ్మెల్యేకు తెలిపారు. భద్రయ్యపేట ప్రజలు కిడ్నీ సమస్యతో బాధ పడుతున్న నేపథ్యంలో వారికి రక్షిత మంచినీరు అందించేందుకు ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయడానికి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు స్నేహితుడు కంచర్ల రాంప్రసాద్ ముందుకు వచ్చారు. రేవిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు, సిబ్బంది స్థానికంగా మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసి అవసరమైన మందులు, వైద్య సాయం అందించారు. ప్రజలకు నడుం నొప్పి.. కాళ్ల నొప్పులు.. నీరసం వంటి లక్షణాలు ఉంటే రేవిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లకు సమాచారమివ్వాలని ఎమ్మెల్యే గంటా సూచిం చారు. కాచి చల్లార్చిన నీటిని తాగాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని డాక్టర్లు కోరారు. నాణ్యమైన వైద్యంతో పాటు ప్రభుత్వం తరపున ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని కిడ్నీ బాధితులు కోరారు. స్థానిక నాయకులు కె.దామోదరరావు, కోరాడ రమణ, కాళ్ల నగేష్ కుమార్, తాట్రాజు అప్పారావు, బి.ఆర్.బి. నాయుడు, కె.లక్ష్మీ, మొకర అప్పలనాయుడు, కాళ్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పెందుర్తి మండలం వైఎస్ఆర్సీపీ విస్తృత స్థాయి సమావేశం





- ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే శోభ హైమవతి
- కూటమి ప్రభుత్వం మోసాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్



**పెందుర్తి, పెన్ పవర్, జూలై 24 :** స్థానిక పెందుర్తి నియోజకవర్గం, సుజాతనగర్ దగ్గర ఆర్ కె ఫంక్షన్ హాల్లో నిర్వహించిన పెందుర్తి మండలం వైఎస్ఆర్సీపీ విస్తృతస్థాయి సమావేశం మరియు బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథులగా మాజీ ఎమ్మెల్యే మరియు అనకాపల్లి పార్లమెంటరీ పరిశీలికురాలు శోభ హైమవతి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ కూటమి ప్రభుత్వంలో ఎవరైనా ప్రశ్నిస్తే అక్రమ కేసులు, ఈ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ కరువు, గంజాయ ఆంధ్రప్రదేశ్ గా మారుస్తున్నారనన్నారు. అనంతరం పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్ మాట్లాడుతూ ప్రతి కార్యకర్త తల ఎత్తుకొని, ప్రతి గడపకు వెళ్ళి మన జగనన్న హయంలో పథకాలు లబ్ధిపొందారో చెప్పొచ్చని,
మాజీమంత్రి మహిళానేత రోజా కోసం సంస్కర హీనంగా మాట్లాడుతున్నారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలకు అభివృద్ధి చేయడం గాలికి వదిలేసి, ప్రశ్నిస్తున్న వారికి అక్రమ కేసులు మరియు భౌతిక దాడులు చేస్తున్నారన్నారు. బాబు షూరిటీ..మోసం గ్యారెంటీ కార్యక్రమం ద్వారా ప్రతి నాయకులు, కార్యకర్తలు గ్రామస్థాయి నుండి ప్రతిఒక్కరికి ప్రజలోకి వెళ్లి, ఈ ప్రభుత్వం ఏ విధంగా ప్రజలను మోసం చేస్తున్నారో జనంలోకి తీసుకువెళ్లాలని, ప్రతి కార్యకర్తకు అన్ని విధాలగా అండగా ఉంటూ పార్టీని బలోపితం చేయడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బైలపూడి భగవాన్ జయరాం, మాజీ రూరల్ జిల్లా అధ్యక్షులు శరగడం చిన్న అప్పలనాయుడు, ఉప్పిలి కనకరాజు, మండల పార్టీ అధ్యక్షులు గోరపల్లి శ్రీను, మాజీ పాక్స్ చైర్మన్ గొర్ల రామునాయుడు, మాజీ కార్పొరేటర్ చొప్ప నాగరాజు, వార్డు అధ్యక్షులు రాపర్తి మాధవరావు, మెంతి మహేష్, గంటెడ్డి మహాలక్ష్మి నాయుడు, దాసరి సత్తిబాబు, బండి సత్తిబాబు, ఎతురాజుల నాగేశ్వర రావు, రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి పాలిశెట్టి సురేష్ రాజ్, జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు బొడ్డపల్లి హేమంత్ కుమార్, మాజీ సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు చందు యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బల్ల రాంబాబు, మాజీ సింహాచలం ట్రస్ట్ సభ్యులు సురిశెట్టి సూరిబాబు, సర్పంచ్లు ఉగ్గిన గోవింద్, కోయిలాడ శ్రీను, బొడ్డు ప్రకాష్, వాలంటీర్ విభాగం అధ్యక్షులు అవగడ్డ శ్రీనివాస్, దాడి అర్జున్, కళ్ళ గంగాధర్, ఎస్జైడి శ్రీను, కిల్లి అప్పారావు, నక్క మహేష్, కోన శ్రీను, యువజన విభాగం అధ్యక్షులు దిలీప్, సాంబ, పెందుర్తి సోషల్ మీడియా కన్వీనర్ సాయిరాం పాత్రుడు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభముగా స్వామివారి నిత్య కల్యాణం





**సింహాచలం, పెన్ పవర్, జూలై 24 :** ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.



## దళిత సాహిత్యంలో మైలురాయి

- జాషువా అత్యున్నత శిఖరాన్ని అధిరోహించారని నివాళి అర్పించారు.
- జాషువా వర్ధంతి సభ - గ్రంథాల ఆవిష్కరణ



**ఎ .యు. పెన్ పవర్, జులై 24 :**ఆంధ్ర విశ్వ కళా పరిషత్ తెలుగు శాఖలో జాషువా వర్ధంతి సభ జరిగింది. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కొండపల్లి సుదర్శన్ రాజు రాసిన రెం డు గ్రంథాలను ఆవిష్కరించారు. ముఖ్యఅతిథి గా పాల్గొన్న ఆర్ట్స్ కామర్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎ.నరసింహరావు దళిత కవుల మరణం కవిత స్మరణం అనే పుస్తకాన్ని ఆవిష్క రించి కవిగా జాషువా అత్యున్నత శిఖరాన్ని అధిరోహించారని నివాళి అర్పించారు.
అరసం ప్రధాన కార్యదర్శి ఉప్పల అప్పలరాజు వచన కవిత్వం క్రైస్తవ ప్రభావం అనే గ్రంధాన్ని ఆవిష్కరించారు.దళిత సాహిత్యంలో మైలురా యి గానే కాకుండా తెలుగు సాహిత్యంలోనే ప్రముఖంగా వెలుగొందుతున్నారని జాషువా ను ప్రశంసించారు .ఆచార్య కొండపల్లి సుదర్శన రాజుగారు మాట్లాడుతూ పాఠశాల ప్రాయం లోనే తనకు జాషువాను గురించి తెలుసుకో వడానికి వారు రాసిన గబ్బిల కావ్యం తమ గ్రామ వాసి ఆయన అప్పటి మంత్రి కల్లూరు చంద్రమౌళి గారు అంకితం తీసుకోవడమే కారణమని పేర్కొన్నారు సభాధ్యక్షులు ఆచార్య గజ్జా యోహాను బాబు గారు జాషువా రాసిన క్రీస్తు చరిత్రకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు రావడంతో దళిత ఇటు క్రైస్తవ సాహిత్యంలో ఆయన భాగస్వామ్యం పేరెన్నికగన్నది అని పేర్కొన్నారుఆత్మీయ అతిధి బహు గ్రంథకర్త ఆచార్య వెలమల సిమ్మన్న గ్రంథాలు రాసిన సుదర్శన రాజు రచన వ్యాసాంగాన్ని విపులంగా వివరించారు.జాషువా పద్య రచన చేసిన సరళ భాషను వాడడం వల్ల వారి సాహిత్యం సామా న్య ప్రజలకు సైతం చేరువయిందని కితాబిచ్చా రు. డాక్టర్ మోకా ప్రతాప్ డాక్టర్ మొంద్రు దాసు లు ఆవిష్కరించిన గ్రంథాల్లోని ఆయా కవులు గొప్పదనాన్ని వారు రాసిన కవిత్వం లోని ప్రముఖ గొప్ప వ్యక్తీకరణలను సోపత్తికంగా శ్రోతలకు వినిపించారు.విద్యార్థులు పరిశోధకు లు అధ్యాపకులు సాహితి ప్రియులు పెద్ద ఎత్తు న హాజరై సభను విజయవంతంగా నడిపిం చారు. డాక్టర్ కృష్ణవేణి స్వాగతం తో ప్రారం భమైన సభ డాక్టర్ గిరీష్ కుమార్ కృతజ్ఞతలతో ముగిసింది.

## రోల్ బాల్ క్రీడాకారులను సన్మానించిన పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు



**గోపాలపట్నం, పెన్ పవర్, జూలై 24 :** విశాఖ పశ్చిమ నియోజకవర్గం, గోపాలపట్నం, కార్యాలయంలో
ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు రోల్ బాల్ స్టేట్ లెవెల్ ఛాంపియన్షిప్-2025, ఈనెల 19, 20వ తేదీన కాకినాడలో జరిగిన స్టేట్ లెవెల్ రోల్ బాల్ ఛాంపియన్షిప్లో విశాఖపట్నంకు చెందిన అండర్ 11,14, అబొవ్ 17, విభాగాలలో బంగారు పథకం మరియు రజిత పథకాలు సాధించిన క్రీడాకారులను సన్మానించి, అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించి, విశాఖ నగరానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో
స్టేట్ అసోసియేషన్ సెక్రెటరీ అనిల్ కుమార్ రెడ్డి, డిస్టిక్ రోల్ బాల్ సెక్రెటరీ తోట లలిత ప్రియ మరియు డిస్టిక్ రోల్ బాల్ కోచ్ పూసర్ల సంతోష్ కుమార్, క్రీడాకారులు పలువురు పాల్గొన్నారు.

# భారతీయులకు ఉద్యోగాలు ఇవ్వొద్దు.. ట్రంప్ మరో బాంబు



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి తన సంచలన వ్యాఖ్యలతో ప్రపంచ దృష్టిని ఆకర్షించారు. ముఖ్యంగా భారతీయులకు ఐటీ ఉద్యోగాల విషయంలో ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. డొనాల్డ్ ట్రంప్ ఇటీవల జరిగిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (%ూా×%) సదస్సులో చేసిన వ్యాఖ్యలు భారతీయులపై తీవ్ర ప్రభావం చూపనున్నాయి. గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి ప్రముఖ టెక్ కంపెనీలకు ఆయన ఇచ్చిన సూచనలు వేలాది మంది భారతీయ ఐటీ నిపుణులకు ఆందోళన కలిగిస్తున్నాయి.

### భారతీయుల నియామకం వద్దని హెచ్చరిక

ట్రంప్ తన ప్రసంగంలో టెక్ కంపెనీలు తమ నియామకాలను విదేశాల్లో కాకుండా అమెరికాలోనే నిర్వహించాలని స్పష్టం చేశారు. “గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి సంస్థలు భారత్‌లో ఉద్యోగులను నియమించుకోవడం మానేయాలి. అమెరికన్లకు ఉద్యోగ అవకాశాలు అందించడంపై కంపెనీలు దృష్టి పెట్టాలి” అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. విదేశాల్లో పెట్టుబడులు పెడుతూ, స్వదేశ ఉద్యోగులను నిర్లక్ష్యం చేయడం సరైంది కాదని ఆయన విమర్శించారు.

### గ్లోబలిస్ట్ మైండ్‌సెట్‌పై మండిపాటు

టెక్ దిగ్గజాల గ్లోబలిస్ట్ దృక్పథాన్ని ట్రంప్ తీవ్రంగా వ్యతిరేకించారు. “చిన్న, మధ్య తరహా అమెరికన్లు ఈ సంస్థల వల్ల దూరంగా పడిపోతున్నారు. కంపెనీలు అమెరికాలో లాభాలు పొందుతూ.. భారతదేశం, చైనాలాంటి దేశాల్లో పెట్టుబడులు పెట్టడం అన్యాయమే” అని ఆయన విమర్శించారు. ఈ సమావేశంలో ట్రంప్ మూడు కీలక %ూా×% ఉత్తర్వులపై సంతకాలు చేశారు. %ూా×% అభివృద్ధిని వేగవంతం చేయడం. ప్రభుత్వ నిధులతో అభివృద్ధి చెందే %ూా×% టూల్స్‌ను రాజకీయంగా తటస్థంగా ఉంచడం. %ూా×% ఎదుగుదలలో ఉన్న ఆటంకాలను తొలగించడంపై ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులు అమెరికాలోనే ఉన్న సంస్థలకు మరింత బలాన్ని ఇస్తాయని, విదేశీ ఆధారాన్ని తగ్గించేందుకు ఉపకరిస్తాయని ట్రంప్ అభిప్రాయపడ్డారు.

### ఎన్నికల స్పృహతో వ్యాఖ్యల సమరం

ట్రంప్ చేసిన ఈ వ్యాఖ్యలు ఆయన 2028 అధ్యక్ష ఎన్నికల సమరానికి సన్నద్ధమవుతున్న తరుణంలో ప్రాధాన్యత సంతరించుకున్నాయి. “అమెరికా ఫస్ట్” అనే నినాదంతో ఆయన గత పాలనలో తీసుకున్న నిర్ణయాలే ఇప్పుడు మళ్లీ పునరావృతమవుతున్నాయి. అమెరికా ఉద్యోగుల కోసం పోరాడుతున్నానని, విదేశీయులకు ఉద్యోగ అవకాశాలు ఇవ్వడం అన్యాయమని ఆయన స్పష్టం చేశారు.

### భారతీయులకు కీలక హెచ్చరిక

ట్రంప్ తాజా వ్యాఖ్యలు అమెరికాలో ఉద్యోగం కోసం ఆశలు పెట్టుకున్న వేలాది భారతీయులకు నిరాశను కలిగించేలా ఉన్నాయి. వీసా పరిమితులు, విదేశీ ఉద్యోగాలపై ఒత్తిడి ఇప్పటికే ఉన్న వేళ, ట్రంప్ వ్యాఖ్యలు భారతీయ ఐటీ రంగానికి కొత్త సవాళ్లను తెస్తున్నాయి.

# ఆస్ట్రేలియాలో భారతీయులపై ఏంటీ దారుణం?




ఆస్ట్రేలియాలో భారతీయులపై జాత్యహంకారపు వేధింపులు ఆగడం లేదు. సిడ్నీ, మెల్‌బోర్న్, అడిలైడ్ వంటి ప్రధాన నగరాల్లో ఇటీవల చోటు చేసుకున్న సంఘటనలు ఆ దేశంలోని వలస ప్రజల భద్రతపై ప్రశ్నార్థకాన్ని మిగులుస్తున్నాయి. ముఖ్యంగా హిందూ ఆలయాలపై విద్వేషపూరిత రాతలు, భారతీయ విద్యార్థులపై దాడులు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి.

### ఆలయంపై హిట్లర్ చిత్రంతో విద్వేష రాతలు

జూలై 21న మెల్‌బోర్న్‌కు సమీపంలోని బోరోనియా ప్రాంతంలో ఉన్న స్వామినారాయణ్ ఆలయంపై గుర్తుతెలియని వ్యక్తులు విద్వేషపూరిత గ్రాఫిటీ రాశారు. ఆలయ గోడపై హిట్లర్ చిత్రాన్ని ఉంచి, దాని కింద “%+శీ ఎశీఎవ దీతీశీఱ%” అంటూ జాత్యహంకార వ్యాఖ్యలు రాయడం తీవ్ర కక్షతత్వానికి నిదర్శనంగా నిలిచింది. ఇదే ప్రాంతంలోని ఆసియన్ కమ్యూనిటీలకు చెందిన కొన్ని రెస్టారెంట్లపై కూడా ఇలాంటి జాత్యద్వేషపూరిత వాక్యాలు కనిపించడం కలకలం రేపింది.

### హిందూ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రేలియా ఆవేదన

ఈ ఘటనపై హిందూ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రేలియా అధ్యక్షుడు మకరంద్ భగవత్ తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. దేవాలయాలు భక్తి, ఐక్యత, శాంతికి ప్రతీకలని, అలాంటి పవిత్ర స్థలాలపై ఇలా దాడులు చేయడం బాధాకరమని ఆయన వ్యాఖ్యానించారు. ఇది వలసదారుల మనోభావాలను గాయపరచే చర్యగా ఆయన అభివర్ణించారు.

### విక్టోరియా ప్రభుత్వం స్పందన

విక్టోరియా రాష్ట్ర ప్రీమియర్ జసింత్ అల్లన్ ఈ ఘటనను తీవ్రంగా ఖండించారు. ఇది కేవలం చిత్తశుద్ధి లేని విధ్వంసం మాత్రమే కాదని, ఒక ప్రణాళికాబద్ధమైన ద్వేషచర్యగా ఆమె అభివర్ణించారు. పోలీసులు ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. బాధిత ఆలయ నిర్వాహకులకు ఆమె ప్రగాఢ సంఘీభావం తెలిపినట్లు సమాచారం.

### భారతీయ విద్యార్థిపై దాడి

ఇక జూలై 19న అడిలైడ్‌లో భారత్‌కు చెందిన చరణ్‌ప్రీత్ సింగ్ అనే విద్యార్థిపై కొందరు వ్యక్తులు దాడికి పాల్పడ్డారు. కారు పార్కింగ్‌కు సంబంధించిన వివాదం తీవ్రమవడంతో దుండగులు అతనిపై పదునైన ఆయుధాలతో దాడి చేసి, జాత్యహంకార వ్యాఖ్యలు చేశారు. ఈ దాడిలో గాయపడిన విద్యార్థి ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ కేసులో ఒక నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేయగా, మిగిలిన వారి కోసం గాలింపు కొనసాగుతోంది.

### జాత్యహంకారానికి తావు లేదు

ఈ సంఘటనలు ఆస్ట్రేలియాలో వలసవాదుల భద్రతపై పలు ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. మల్టీకల్చరల్ సమాజంగా పేరు తెచ్చుకున్న ఆస్ట్రేలియాలో ఇలా భారతీయులపై దాడులు జరగడం ఆందోళన కలిగించే విషయం. భారత ప్రభుత్వంతో పాటు, అక్కడి పాలకవర్గాలు, స్థానిక హిందూ సంఘాలు కలిసి ఇలాంటి దాడులపై తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. జాత్యహంకారానికి ఎటువంటి స్థలమూ ఉండకూడదు. హింస, ద్వేషం పుట్టించే చర్యలను ఏ దేశమైనా కఠినంగా శాసించాలి. ఆస్ట్రేలియాలోని ఇటీవలి ఘటనలు అక్కడి భారతీయ సమాజాన్ని కలచివేస్తున్నాయి. సమాజంలో ఐక్యత, గౌరవం, భద్రతకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాల్సిన సమయం ఇది.

# చేసుకున్నోళ్లకు చేసుకున్నంత.. మధుయాష్కీ కి మించిన ఉదాహరణమేముంటుంది?




కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేత మధుయాష్కి గౌడ్ కు ఇక ఈ మూడేళ్ల కాలంలో ఎటువంటి పదవులు దక్కే అవకాశాలు లేవు. ఆయన మొన్నటి ఎన్నికల్లో ఎల్బీనగర్ నుంచి పోటీ చేసి ఓటమి పాలయిన నేపథ్యంలో ఆయనకు అన్ని దారులు మూసుకుపోయాయి. కాంగ్రెస్ హైకమాండ్ కూడా గత ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి పాలయిన వారికి ఎలాంటి పదవులు ఇవ్వరాదని నిర్ణయించడంతో పదవులకు మధు యాష్కి గౌడ్ పదవులకు దూరంగా ఉండాల్సి వస్తుంది. ఆయన పెద్దగా యాక్టివ్ గా పార్టీలో లేకపోవడానికి కూడా కారణమదే. రాహుల్ గాంధీ టీంలో చురుకైన మెంబర్ గా ఒకనాడు వెలుగు వెలిగిన మధుయాష్కి గౌడ్ కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం పదవులు లేకుండా ఉండిపోవాల్సి వచ్చింది.

### జిల్లాను వదలి...

నిజానికి ఇది మధుయాష్కీ గౌడ్ చేసుకున్న స్వయం కృతాపరాధమే. ఆయన నిజామాబాద్ జిల్లాను వదిలి రావడమే చేసిన అతి పెద్ద తప్పు. అక్కడి నుంచి ఎల్.బి.నగర్ కు రావడంతో అక్కడి ప్రజలు ఆదరించలేదు. నిజామాబాద్ పార్లమెంటు సభ్యులుగా పోటీ చేయకపోవడం వరకూ కరెక్టే అయినా ఆ జిల్లాలో ఏదో ఒక అసెంబ్లీ స్థానానికి పోటీ చేసి ఉంటే కొంత అనుకూల ఫలితం వచ్చేదని అంటున్నారు. కానీ కాంగ్రెస్ హైకమాండ్ కోరిన వెంటనే నిజామాబాద్ ను వదిలి ఎల్.బి.నగర్ కు రావడం, హైదరాబాద్ నగరంలో కాంగ్రెస్ కు పెద్దగా ఓటు బ్యాంకు లేకపోవడంతో ఓటమి తప్పలేదు. దీంతో మరో ఐదేళ్ల పాటు పదవి కోసం వెయిట్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.

### ఉద్యమంలో పాల్గొన్న...

మధుయాష్కి గౌడ్ తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన ఉద్యమంలో పాల్గొంటూనే కాంగ్రెస్ అధిష్ఠానాన్ని తెలంగాణ ఏర్పాటు కోసం ఒప్పించేందుకు తనవంతు ప్రయత్నం చేశారు. 2009 నుంచి 2014 వరకు ఆయన ఇంచుమించు రాష్ట్ర మీడియాలో వార్తల్లో నిలిచిన వ్యక్తి. అయితే, 2014 ఎన్నికలతో ఆయన రాజకీయ ప్రయాణం మారింది. తెలంగాణ కోసం పోరాడిన ఇమేజ్ ఉన్న మధు యాష్కి ఆ ఎన్నికల్లోనూ గెలిచి కచ్చితంగా హ్యాట్రిక్ కొడతారని అంతా భావించినా, సీన్ రివర్స్ అయ్యింది. టీఆర్ఎస్ తరపున స్వయంగా పార్టీ అధినేత కేసీఆర్ కూతురు కల్వకుంట్ల కవితనే పోటీ చేయడంతో మధు యాష్కికి ఓటమి తప్పలేదు. సుమారు లక్షా యాభై వేల ఓట్ల తేడాతో కవిత చేతిలో ఆయన ఓటమి పాలయ్యారు.

### దూరంగా ఉండి...

దీంతో ఆయన అప్పటి నుంచి జిల్లా, రాష్ట్ర రాజకీయాల్లో సైలెంట్ గా మారిపోయారు. నియోజకవర్గానికి కూడా ఎప్పుడో అన్నట్లుగా తప్పితే పర్యటించింది లేదు. సాధారణ కుటుంబం నుంచి వచ్చినా ఢిల్లీ యూనివర్సిటీలో లా చదవడం, అమెరికాలో లా ఫర్మ్ నిర్వహించిన ఆయన టాలెంట్ ను కాంగ్రెస్ అధిష్ఠానం గుర్తించింది. కానీ మధుయాష్కి గౌడ్ ఓడిన తర్వాత జిల్లాను పట్టించుకోకుండా విదేశాలకు, ఢిల్లీకే పరిమితం కావడంతో ఆయన రాజకీయ జీవితంలో ఎదుగు బొదుగూ లేకుండా పోయింది. తనతో పాటు పార్లమెంటు సభ్యులుగా ఉన్న వారు నేడు రాష్ట్ర మంత్రులుగా ఉంటే మధు యాష్కి గౌడ్ మాత్రం సాధారణ కాంగ్రెస్ నేతగానే మిగిలిపోవాల్సి వచ్చింది. అది ఆయన చేసుకున్నదే. అందుకే రాజకీయాల్లోనూ చేసుకున్నవారికి చేసుకున్నంత అనే సామెత వర్తిస్తుంది.

## బ్రేకింగ్... 6 పాకిస్థాన్ డ్రోన్లను కూల్చేసిన భారత్!



**హైదరాబాద్ పెన్ పవర్:** పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్, తదనంతర పరిణామాలతో పాకిస్థాన్ జ్ఞానం వస్తుందని చాలామంది భావించి ఉంటారు! కానీ.. నాడు భారత్ దూకుడు తట్టుకోలేక, కాల్పుల విరమణ అంటూ కాళ్ల బేరానికి వచ్చిన పాక్.. తెర వెనుక ఆగడాలు మాత్రం ఆపడం లేదు. ఈ క్రమంలో తాజాగా డ్రోన్ లతో కవ్వింపు చర్యలకు పాల్పడింది. అయితే... భారత్ మాత్రం గట్టిగా బుద్ది చెప్పింది. అవును... పాకిస్థాన్ మరోసారి తన వక్ర బుద్ధిని బయటపెట్టింది. భారత్ పై కుట్రలు పన్నే విషయంలో తన వైఖరి మారదని చెప్పకనే చెప్పింది. ఇందులో భాగంగా... తాజాగా పంజాబ్ రాష్ట్రంలోని అమృత్ సర్ సమీపంలోని సరిహద్దు గుండా ఆయుధాలను, మత్తు పదార్థాలను మన దేశంలోకి డ్రోన్ ల ద్వారా పంపేందుకు కుట్ర పన్నింది. అయితే... భారత సరిహద్దు దళం (బీఎస్ఎఫ్) ఆ కుట్రను భగ్నం చేసింది. ఇందులో భాగంగా.. పాక్ నుంచి భారత్ సరిహద్దుల్లోకి ప్రవేశించిన ఆరు డ్రోన్లను కుప్పకూల్చింది. ఈ సందర్భంగా వాటితో రవాణా చేయబడుతోన్న మూడు తుపాకీలు, మేగజీన్లతోపాటు ఒక కిలో హెరాయిన్ ను స్వాధీనం చేసుకుంది. ఈ మేరకు బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ అధికారులు ఈ విషయాలను మీడియాకు వెల్లడించారు. బుధవారం రాత్రి భారత్ భూభాగంలోకి వస్తున్నట్లు అనుమానాస్పద వస్తువులు ఎగిరివస్తున్న గుర్తించిన బీఎస్ఎఫ్ సిబ్బంది.. వెంటనే అప్రమత్తమయ్యారు. ఈ సమయంలోనే పాకిస్థాన్ కు చెందిన డ్రోన్లు భారత్ వైపు దూసుకొస్తున్నట్లు గుర్తించారు. అనంతరం కౌంటర్ ఆపరేషన్ చేపట్టారు. ఇందులో భాగంగా.. మోథే సమీపంలో 5 డ్రోన్లను నేల కూల్చారు. మరోవైపు గురువారం తెల్లవారు జామున అట్టారీ గ్రామానికి సమీపంలో మరో డ్రోన్ ను కూల్చివేసినట్లు తెలిపారు. దీని నుంచి రెండు మ్యాగజైన్స్ ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అనంతరం తర్న్ తరన్ జిల్లాలోని దాల్ గ్రామం సమీపంలో జరిగిన మరొక సంఘటనలో వరి పొలం నుండి ఒక పిస్టల్, ఒక మ్యాగజైన్ ను స్వాధీనం చేసుకున్నారు!

## ‘ఆ రెండు కులాలు’.. బీసీ నేత రామచంద్ర యాదవ్ వివాదాస్పద వ్యాఖ్యలు!



**హైదరాబాద్ పెన్ పవర్:** దశాబ్దాలుగా రాష్ట్రంలో ప్రభుత్వాలను నడుపుతున్న రెండు కులాలకు చెందిన నాయకులను వచ్చే ఎన్నికల్లో అసెంబ్లీలో అడుగు పెట్టనీయకూడదని బీసీవై పార్టీ నేత రామచంద్ర యాదవ్ పిలుపునిచ్చారు. అయితే రెండు ప్రధాన సామాజికవర్గాల పేర్లు ప్రస్తావిస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. భారత చైతన్య యువజన పార్టీ రెండవ ఆవిర్భావ వేడుకలు నిర్వహించిన రామచంద్ర యాదవ్.. రాష్ట్రంలో ప్రధాన సామాజిక వర్గాలుగా చెలామణి అవుతున్న కమ్మ, రెడ్డి కులాలపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కమ్మ, రెడ్డి కులాలకు చెందిన నాయకులే రాష్ట్రాన్ని ఎక్కువగా పాలించారని ముఖ్యమంత్రి చంద్రబాబు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పార్టీలను ప్రస్తావిస్తూ రామచంద్రయాదవ్ విమర్శలు గుప్పించారు. సంవత్సరాలుగా రాష్ట్రాన్ని పాలిస్తున్న రెండు కులాల వారు బీసీల ప్రగతికి ఏ మాత్రం కృషి చేయలేదని రామచంద్ర యాదవ్ ఆరోపించారు. ప్రజలు అప్పగించిన అధికారాన్ని దుర్వినియోగం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

స్వాతంత్ర్యం వచ్చిన నుంచి రెండు వర్గాలు వారే రాష్ట్రాన్ని ఎక్కువగా పాలిస్తున్నారని, వారిని పాలన నుంచి బహిష్కరించాల్సిన అవసరం ఉందని రామచంద్ర యాదవ్ పిలుపునిచ్చారు. ఆ రెండు సామాజికవర్గాల మినహా మిగిలిన అన్ని సామాజికవర్గాలను ఏకం చేసే బాధ్యతను బీసీవై పార్టీ తీసుకుంటుందని ఆయన ప్రకటించారు. రెండు రాష్ట్రాల్లోనూ బలహీనవర్గాల వారు రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. అయితే రామచంద్రయాదవ్ వ్యాఖ్యలపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రాజకీయ పార్టీని ప్రారంభించి ఇతర కులాలను కించపరచడం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. గత నాలుగు దశాబ్దాల్లో రాష్ట్రాన్ని ఎక్కువగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన మామ, టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ పాలించారు. అదేసమయంలో వైసీపీ అధినేత జగన్మోహనరెడ్డి, ఆయన తండ్రి రాజశేఖర్ రెడ్డి కూడా సీఎంలుగా పనిచేశారు. వీరు కాకుండా కోట్ల విజయభాస్కరరెడ్డి, మర్రి చెన్నారెడ్డి, నేదురుమల్లి జనార్దన్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి వంటివారు ముఖ్యమంత్రులుగా పనిచేశారు. అయితే సీఎంలుగా పనిచేసిన నేతలను టార్గెట్ చేసిన రామచంద్రయాదవ్ కమ్మ, రెడ్డి సామాజికవర్గాలను కించపరిచేలా వ్యాఖ్యానించడంపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి.

## పిక్ ఆఫ్ ది డే... పవన్ - లోకేష్ ల ఈ బంధం ఏనాటిదో..!



**హైదరాబాద్ పెన్ పవర్:** రాజకీయాల్లో శాశ్వత శత్రువులు, శాస్వత మిత్రులు ఉండరని అంటారు! ఇదే సమయాల్లో.. రాజకీయాల్లో నిజమైన బంధాలు, ఆత్మీయ అనుబంధాలు తక్కువని.. ఇక్కడ కేవలం అవసరాలు మాత్రమే ఉంటాయని చెబుతారు! అయితే... పవన్ కల్యాన్ – లోకేష్ ని చూసినవారు మాత్రం వీరిది రాజకీయ బంధం కంటే ఎక్కువ అనే మాటలు చెబుతుంటారు. అందుకు కారణం వీరిద్దరూ!

అవును... కొణిదెల వారి కుటుంబంలో అందరికంటే ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిన్నవారు! దీంతో... అన్నలిద్దరికీ ఆయన తమ్ముడు! కానీ... రాజకీయాల్లో మాత్రం ఆయనకు ఓ తమ్ముడు ఉన్నారు.. ఆయనే మంత్రి లోకేష్! సందర్భం ఏదైనా... పవన్ ను “పవన్ అన్నా” అని అప్యాయంగా పిలుస్తుంటారు, సంభోదిస్తుంటారు నారా లోకేష్.

ఈ క్రమంలో తాజాగా నేడు ఏపీ కేబినెట్ సమావేశానికి ముందు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను మంత్రి నారా లోకేష్ హృదయపూర్వకంగా కౌగిలించుకున్నారు. ఈ పిక్ ఇప్పుడు నెట్టింట వైరల్ గా మారింది. రాజకీయాల్లో ఈ స్థాయి ఆత్మీయత అత్యంత అరుదనే మాటలు వినిపిస్తున్నాయి. ఈ సమయలో వారితో పాటు మంత్రులు అచ్చెన్నాయుడు, మనోహర్, కందుల దుర్గేష్ కూడా ఉన్నారు. ఈ సందర్భంగా... ఈ ఒక్క ఫోటో ఆంధ్రప్రదేశ్ లో ఎన్డీయే కూటమి బలంతో పాటు ఐక్యత గురించి చెప్పకనే చెబుతుందని.. ఏపీ భవిష్యత్తు రాజకీయాలను ఈ ద్వయం శాసించనుందనే సంకేతాలు ఈ కౌగిలింతలో కనిపిస్తున్నాయని అంటున్నారు! వీరి అనుబంధం ఇలా ఉన్నంతకాలం ఏపీలో కొన్ని దశాబ్ధలపాటు కూటమికి సమస్య ఉండదని చెబుతున్నారు!

కాగా... హరిహర వీరమల్లు సినిమా విడుదల సందర్భంగా “మా పవన్ అన్న” అంటూ లోకేష్ ట్వీట్ చేసిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా... పవర్ స్టార్ అభిమానుల్లాగే తానూ సినిమా ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా... పవనన్న, ఆయన సినిమాలు, ఆయన స్వాగ్ నాకు చాలా చాలా ఇష్టం అని లోకేష్ తెలిపారు. కాగా... సీఎం చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరుగుతోంది. ఈ కేబినెట్ భేటీలో సుమారు 40కి పైగా అజెండా అంశాలపై చర్చిస్తున్నట్టు తెలుస్తోంది. ఇందులో ప్రధానంగా... ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్స్ మాన్యుఫ్యాకర్చరింగ్ పాలసీకి కేబినెట్ ఆమోదం తెలపనున్నట్టు చెబుతున్నారు. ఇదే సమయంలో.. అమరావతిలో నిర్మాణాలకు సంబంధించి సీఆర్‌డీఏ అథారిటీ నిర్ణయాలకు మంత్రివర్గం ఆమోదం తెలుపనున్నట్లు తెలుస్తోంది.

# బాత్ రూమ్ లో స్పై కెమెరా... భార్యకు భర్త వేధింపులు!



**హైదరాబాద్ పెన్ పవర్:** నిండు నూరేళ్లు కష్ట సుఖాలలో ఒకరికి ఒకరు తోడుంటూ పిల్లా పాపలతో, సుఖసంతోషాలతో కలిసి ఉండాల్సిన దంపతులకు సంబంధించి ఇటీవల వెలుగులోకి వస్తోన్న విషయాలు తీవ్ర కలకలం రేపుతోన్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా... గత కొన్ని రోజులుగా వరుసగా హత్యాయత్నాలు, హత్యలు జరుగుతూనే ఉన్నాయి. దీనికి సంబంధించి రోజుకో రకం ఘటన తెరపైకి వస్తోంది.

ఫలితంగా వారిలో ఒకరు కాలగర్భంలో కలిస్పోతుంటే.. మిగిలిన వారు కటకటాల పాలవుతున్నారు. ఫైనల్ గా వారికి పుట్టిన పిల్లలు అన్నీ ఉండి అనాథలవుతున్నారు. ఈ విధంగా... కొంతమంది జీవితాల్లో భాగస్వాములే మిలిటెంట్లుగా మారుతున్న పరిస్థితి! ఈ సమయంలో మహారాష్ట్రలో భార్య కోసం బాత్ రూమ్ లో స్పై కెమెరా పెట్టి, బ్లాక్ మెయిల్ చేస్తోన్నారనే భర్త వ్యవహారం తెరపైకి వచ్చింది!

అవును... తన భర్త తన వ్యక్తిగత క్షణాలను రహస్యంగా రికార్డ్ చేయడానికి బెడ్ రూమ్, బాత్ రూమ్ లో స్పై కెమెరాలను ఏర్పాటు చేశాడని మహారాష్ట్ర ప్రభుత్వ అధికారిణి ఒకరు ఆరోపించారు. ఆ వీడియోలతో తనను కట్నం కోసం శారీరకంగా, మానసికంగా వేధించాడని ఆరోపించారు. ఈ మేరకు అంబేగావ్ పోలీస్ స్టేషన్ లో ఆమె తన భర్తపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా... ప్రభుత్వ ఉద్యోగి అయిన తన భర్త కారు లోన్ ఈఎంఐ లు చెల్లించడానికి తన తల్లిదండ్రుల నుండి రూ. 1.5 లక్షలు డిమాండ్ చేశాడని అతని భార్య ఆరోపించారు. దీనికి తాను నిరాకరించడంతో.. దాడి చేసి, తన డిమాండ్లను నెరవేర్చకపోతే ఆ సన్నిహిత దృశ్యాలను వైరల్ చేస్తానని బెదిరించాడని ఆమె తన ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో... ఆమె భర్త, అతని తల్లి, ముగ్గురు సోదరీమణులు, వారిలో ఇద్దరి భర్తలపై భార్తీయ న్యాయ సంహిత (బీ.ఎన్.ఎస్) సెక్షన్ 85, 115(2) కింద పోలీసులు కేసు నమోదు చేశారు! దీనిపై స్పందించిన పోలీసులు.. ఆరోపణలపై దర్యాప్తు జరుగుతోందని అన్నారు.

# అచ్చెన్న... కోరి చెడగొట్టుకుంటున్నారా ?



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలుగుదేశం పార్టీ అధినాయకత్వం కింజరాపు కుటుంబాన్ని ఎంతగానో గౌరవిస్తుంది. దానికి కారణం దివంగత నాయకుడు కేంద్ర మాజీ మంత్రి ఎర్రన్నాయుడు. ఆయన చంద్రబాబు సమకాలీనుడు. బాబుతో అత్యంత స్నేహం నెరిపిన వారు. కష్టంలో అండగా ఉన్న వారు. ఆయన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలు అయ్యారు. ఇక ఆయన ఎంపీగా ఢిల్లీకి వెళ్ళినపుడే తమ్ముడు అచ్చెన్నాయుడుని అసెంబ్లీకి వచ్చేలా చూసుకున్నారు. దానికి చంద్రబాబు కూడా ఓకే చెప్పారు. అలా 1996లో మొదలైన అచ్చెన్న రాజకీయ జీవితం మూడు దశాబ్దాలు దాటుతోంది. ఆయనకు చంద్రబాబు ఎంతగానో ప్రోత్సాహం ఇస్తూ వస్తున్నారు 2014లో టీడీపీ ప్రభుత్వం రాగానే అయిదేళ్ళ పాటు మంత్రిగా చేశారు. 2019 తరువాత పార్టీ ఓడితే ఏపీ టీడీపీ ప్రెసిడెంట్ గా చేసి హోదాను కల్పించారు 2024లో పార్టీ మళ్ళీ పవర్ లోకి రాగానే కీలకమైన వ్యవసాయ శాఖ ఇచ్చి ఆయన హోదా ఏమిటో చెప్పారు. ఇక అచ్చెన్న కుటుంబం నుంచి రామ్మోహన్ నాయుడు కేంద్ర మంత్రిగా ఉన్నారు. ఆయన అన్న అల్లుడు రాజమండ్రి అర్బన్ ఎమ్మెల్యేగా ఉన్నరు. ఇలా ఒకే కుటుంబంలో మూడు పదవులు ఇవ్వడమే కాదు కేంద్రంలో రాష్ట్రంలో మంత్రులుగా చేశారు.

అలాంటపుడు అచ్చెన్నాయుడు ఎంత బాధ్యతగా ఉండాలన్నదే పార్టీలో చర్చగా ఉంది. తాజాగా ఆయన విజయనగరం జిల్లా కొత్తవలసలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మాట్లాడుతూ ఆడబిడ్డలకు నెలకు 1500 పథకం ఇవ్వాలీ అంటే ఏపీని అమ్మేసుకోవాల్సిందే అని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ పథకం అంత ఖర్చు అవుతుందని అమలు చేయలేమని అన్నట్లుగా సంకేతాలు ఇచ్చేశారు.

ఇది వైసీపీకి అంది వచ్చిన అస్త్రంగా మారింది అని అంటున్నారు. నిజానికి కూటమి పెద్దలు ఎవరూ ఇలాంటి ప్రకటనలు ఇవ్వడం లేదు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని చెబుతున్నారు. తాము చేసిన పనుల గురించి జనాలకు చెప్పమని పంపిస్తే చేయని వాటి గురించి మాట్లాడడం అందులోనూ వ్యతిరేకత వచ్చేలా వ్యాఖ్యలు చేయడమేంటి అని టీడీపీ అధినాయకత్వం మండిపడుతోందిట.

అచ్చెన్న చేసిన వ్యాఖ్యలతో వైసీపీ సోషల్ మీడియా ఫుల్ యాక్టివ్ అయి ఆడబిడ్డలకు మోసం చేశారు అని వెల్లువలా పోస్టింగులు పెడుతోంది. దీంతో కూటమికి ఇది తలనొప్పిగా మారింది. దాంతో అచ్చెన్న తీరు మీద అయితే పెద్దలు మంటగా ఉన్నారు అని ప్రచారం సాగుతోంది. బాధ్యత గలిగిన వారు సహనంతో ఉండాలని అనవసరమైన వ్యాఖ్యలు ఎందుకు అన్న ప్రశ్నలు వస్తున్నాయి. ఇక వ్యవసాయ మంత్రిగా అచ్చెన్న పనితీరు పట్ల కూడా అసంతృప్తి ఉందని అంటున్నారు. జగన్ వరస బెట్టి రైతులనే పరామర్శిస్తూ వస్తున్నారు. జగన్ విమర్శలకు సరైన కౌంటర్లు కూడా ఇవ్వలేకపోతున్నారు అని అచ్చెన్న మీద ఇప్పటికే అసంతృప్తి ఉందిట. దానికి తోడు అన్నట్లుగా ఆయన తన వ్యాఖ్యలతో ఇబ్బందులు కోరి తెచ్చుకున్నారు అని అంటున్నారు. శ్రీకాకుళం జిల్లాలో చూస్తే ఎంతో మంది ఆశావహులు ఉండగా ఒకే కుటుంబానికి ఒకే సామాజిక వర్గానికి చెందిన వారికి కేంద్ర రాష్ట్ర మంత్రి పదవులు ఇచ్చారు అన్నది తమ్ముళ్ల అసంతృప్తిగా ఉంది. దీంతో ఇపుడు అచ్చెన్న విషయంలో ఏమైనా ఆలోచిస్తే కనుక కాళింగ సామాజిక వర్గానికి చెందిన వారికి మంత్రి పదవి ఇచ్చి ఆయనను పార్టీ పదవిలో నియమించినా ఆశ్చర్యం లేదని అంటున్నారు. మొత్తానికి నోరా పదవికి చేటే అని అచ్చెన్న తొందరలోనే నిరూపించబోతున్నారా అంటే వెయిట్ అండ్ సీ.

# 198 మందితో విమానం సిద్ధం... తాగి దొరికేసిన మహిళా పైలెట్!



**హైదరాబాద్ పెన్ పవర్:** సాధారణంగా రోడ్లపై టూ వీలర్ పైనో, ఫోర్ వీలర్ లోనో వెళ్తున్నప్పుడు పోలీసులు డ్రంక్ %ెు% డ్రైవ్ టెస్ట్ చేయడం నిత్యం చూస్తూనే ఉంటారు! దొరికిన వారికి ఫైన్ వేయడం, కౌన్సిలింగ్, మరికొంతమందికి కొన్ని రోజుల జైలు మొదలైన పనిష్మెంట్స్ ఉంటాయి! ఈ క్రమంలో తాజాగా ఫ్లైట్ ఎక్కే ముందు ఓ మహిళా పైలెట్ తాగి పట్టుబడిన ఘటన తెరపైకి వచ్చింది.దఅవును... స్వీడన్ రాజధాని స్టాక్ హోమ్ నుంచి న్యూయార్క్ కు డెల్టా విమానాన్ని నడిపే ముందు ఆల్కహాల్ పరీక్షలో ఓ మహిళా అమెరికన్ పైలెట్ దొరికేసింది! దీంతో... స్టాక్ హోమ్ విమానాశ్రయంలో ఆ మహిళా పైలట్ ను అధికారులు అరెస్టు చేశారు. అనంతరం ఆ విమానాన్ని రద్దు చేయడంతో పాటు.. డెల్టా విమానయాన సంస్థకు భారీ జరిమానా విధించారు. దీంతో ఈ విషయం వైరల్ గా మారింది. వివరాల్లోకి వెళ్తే.. జూలై 23, 2025న స్టాక్ హోమ్ నుండి న్యూయార్క్ కు విమానం ప్రయాణించాల్సి ఉంది. ఈ విమానం కోసం 198 మంది ప్రయాణికులు సిద్ధంగా ఉన్నారు. ఈ సమయంలో... డెల్టా ఎయిర్ లైన్స్ పైలట్ ఆల్కహాల్ బ్రీత్ అనలైజర్ పరీక్షలో విఫలమయ్యారు. అధికారులు వెంటనే ఆ అమెరికన్ మహిళను అరెస్టు చేశారు.. విమానాన్ని రద్దు చేశారు. ఇదే సమయంలో... మొత్తం 198 మంది ప్రయాణికుల్లో ఒక్కొక్కరికి %వి%705 పరిహారం ఇవ్వాలని సూచించింది. దీంతో... మొత్తం 1,40,000 డాలర్లు ప్రయాణికులకు ప్రత్యక్ష చెల్లింపులు జరిగాయి. ఈ చెల్లింపులు కాకుండా... తదుపరి విమానం షెడ్యూల్ అయ్యే వరకూ వసతి, భోజనం కోసం అదనపు ఖర్చులు చెల్లించాలని సూచించింది! కాగా... యూరోపియన్ యూనియన్ ఏవియేషన్ సేఫ్టీ ఏజెన్సీ (ఈఏఎస్ఏ) నిబంధన 2018/1042 ప్రకారం... యూరోపియన్ యూనియన్ విమానాశ్రయాల నుండి పనిచేస్తున్న అందరు పైలట్లు, సిబ్బందికి ఇటువంటి తనిఖీలను తప్పనిసరి. ఇదే సమయంలో.. యూఎస్ ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్.. పైలట్లు విమానాలు నడిపే ముందు కనీసం 8 గంటలు మద్యం సేవించకుండా ఉండాలని నిర్దేశిస్తుంది. కాగా... ఈ ఏడాది ప్రారంభంలో.. ఇద్దరు డెల్టా విమాన సహాయకులను నెథర్లాండ్ రాజధాని ఆమ్ స్టర్ డ్యామ్ లో విమానం బయలుదేరే ముందు అరెస్టు చేశారు. వీరిద్దరూ అమెరికాలో మద్యం సేవించినట్లు తేలడంతో అదుపులోకి తీసుకున్నారు! 2019లో స్కాట్లాండ్ లోని గ్లాస్గోలో యునైటెడ్ పైలట్లు తాగి ఉన్నట్లు గుర్తించబడిన తర్వాత జైలు పాలయ్యారు.

# ఒక వేలు అటు.. నాలుగు వేళ్లు ఇటు.. తమ్ముళ్లతో తల నొప్పులు ..!



**హైదరాబాద్ పెన్ పవర్:** సీఎం చంద్రబాబుకు.. సొంత పార్టీ నాయకులతోనే తలనొప్పులు వస్తున్న విషయం తెలిసిందే. అధికారంలోకి రాకముందు.. సైలెంట్‌గా ఉండే నాయకులు పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత.. మాత్రం తమ విశ్వరూపం చూపిస్తున్నారు. దీంతో చంద్రబాబుకు ఇబ్బందికర పరిణామాలు ఎదురవుతున్నాయి. వైసీపీ నాయకులు అరాచకాలు చేస్తున్నారని.. ప్రజలను బెదిరించారని.. అక్రమాలకు పాల్పడ్డారని.. ప్రభుత్వం పదే పదే చెబుతోంది. దీనికి సంబంధించి.. కొందరిపై కేసులు కూడా నమోదు చేస్తోంది. ఇక, నోటికి ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని.. సోషల్ మీడియాలోనూ.. దుష్ప్రచారం చేస్తున్నారని పార్టీ నాయకులు.. ఈ విషయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సీఎం చంద్రబాబు సూచిస్తున్నారు. వారికి దిశానిర్దేశం కూడా చేస్తున్నారు. అయితే.. వైసీపీ వైపు ఒక వేలు చూపిస్తుంటే.. సొంత పార్టీ నాయకుల వైపు నాలుగు వేళ్లు కనిపిస్తున్నాయి. వారు చేస్తున్న వ్యాఖ్యలు.. అధికారులు.. సహా ప్రత్యర్థులపై వారి దూకుడు వంటివి వివాదాస్పదంగా మారాయి. మహిళలను వైసీపీ కించపరిచింది అని ప్రచారం చేసేలోగా.. టీడీపీ ఎమ్మెల్యే ఒకరు వైసీపీ ఫైర్ బ్రాండ్ నాయకురాలిపై తీవ్ర అభ్యంతర వ్యాఖ్యలు చేశారు. దీంతో వైసీపీ పై వ్యతిరేక ప్రచారం చేయాలని అనుకుని కూడా వెనక్కి తగ్గారు. ఇక, వైసీపీ అధినేత జగన్‌కు పోలీసులు అంటే లెక్కలేదు.. వారిపై దూషణలు చేస్తున్నారని ప్రచారం చేయాలని అనుకున్న సమయంలో అన్నీ ఏర్పాట్లు చేసుకున్న సమయంలో అనంతపురానికి చెందిన సీనియర్ నేత ఒకరు ఏకంగా ఏఎస్పీని అరెయ్-ఒరేయ్ అంటూ దూషించారు. పోనీ.. అధికారులనైనా వదిలారా? అంటే అది కూడా లేదు. ఇక, వైసీపీ అక్రమాలు చేసిందని ప్రచారం చేస్తున్నారు.

కానీ.... మరోవైపు.. టీడీపీ నేతలు చేస్తున్న వాటిని అనుకూల మీడియానే వెలుగులోకి తీసుకువస్తోంది. దీంతో తమ్ముళ్ల నుంచి పెద్ద ఎత్తున చంద్రబాబుకు సెగ తగులుతోంది. వారు మారేలా కనిపించడం లేదు. పోనీ.. ఇప్పటికిప్పుడు వారిని మార్చుదామా? అంటే అది కూడా సాధ్యం కాదు. దీంతో చంద్రబాబు వేచి చూస్తున్నారు. వచ్చే ఎన్నికల నాటి వరకు వేచి చూసి.. అప్పుడు మార్పులు చేస్తారా? అంటే.. చేయొచ్చు. కానీ.. అప్పటికే ప్రజల్లో వ్యతిరేకత పెరిగితే.. ఇబ్బందులు వస్తాయి. సో.. దీనిని బట్టి.. చంద్రబాబు ఇప్పటికిప్పుడు నిర్ణయాలు తీసుకోవాలన్న చర్చ కూడా సాగుతోంది. మరి ఏం చేస్తారో చూడాలి.

# అమెరికా తర్వాత ఆంధ్రప్రదేశ్ లోనే.. కూటమి సర్కారు ప్రయత్నాలు ఫలిస్తున్నట్లే...



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐటీ అభివృద్ధికి ఏపీ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలిస్తున్నాయనే టాక్ వినిపిస్తోంది. విశాఖ కేంద్రంగా అతిపెద్ద డేటా సెంటర్ ఏర్పాటు చేసేందుకు గూగుల్ సిద్ధమవడం గేమ్ ఛేంజర్ గా చెబుతున్నారు. గూగుల్ నిర్ణయంతో అమెరికా వెలుపల ఆ సంస్థ రెండో అతిపెద్ద కార్యాలయానికి విశాఖ కేంద్రం కానుందని అంటున్నారు. విశాఖలో ఐటీ పరిశ్రమలు ఏర్పాటు చేస్తే నామమాత్రపు ధరకే భూములు కేటాయిస్తామని గతంలోనే ప్రభుత్వం ప్రకటించింది. దీంతో గత ఏడాది డిసెంబరులో ప్రభుత్వంతో గూగుల్ ఒప్పందం చేసుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు, యువనేత, ఐటీ మంత్రి నారా లోకేశ్ సమక్షంలో అప్పట్లో గూగుల్ ప్రతినిధులు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్నారు.

ఏడు నెలల క్రితం ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్న గూగుల్ విశాఖలో అతిపెద్ద డేటా సెంటర్ ఏర్పాటుకు ప్రయత్నాలు ప్రారంభించిందని తాజాగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. మధురవాడ ఐటీ సెజ్ ప్రాంతంలో దాదాపు 500 ఎకరాలు గూగుల్ సంస్థకు కేటాయించారు. ఇందులో సుమారు 80 ఎకరాల్లో డేటా సెంటర్ ఏర్పాటు కానుందని అంటున్నారు. గూగుల్ కు ప్రపంచ వ్యాప్తంగా కార్యాలయాలు ఉండగా, విశాఖలో స్థాపించనున్న డేటా సెంటర్ అమెరికాలోని ఆ సంస్థ ప్రధాన కార్యాలయం తర్వాత అతిపెద్దదిగా చెబుతున్నారు. వేలాది ఉద్యోగాలతోపాటు ఏపీలో ఐటీ వృద్ధికి గూగుల్ కార్యాలయం ఏర్పాటు గేమ్ ఛేంజర్ గా ఉపయోగపడనుందని పరిశీలకులు భావిస్తున్నారు. ఇప్పటికే మైక్రోసాఫ్ట్ కూడా ఏపీలో క్వాంటం కంప్యూటింగ్ ఏర్పాటుకు పెట్టుబడులు పెట్టేందుకు రెడీ అయింది. దీంతో ప్రభుత్వం ఊహిస్తున్నట్లు మరిన్ని పరిశ్రమలు వచ్చే అవకాశం ఉందని అంటున్నారు. గూగుల్ ఒప్పందం విశాఖలో కార్యాలయం ఏర్పాటుకు

కాగ్నిజెంట్ కూడా ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. ఇక మన దేశీయ ఐటీ దిగ్గజం టీసీఎస్ కూడా విశాఖ కేంద్రంగా సర్వీస్ సెంటర్ ఏర్పాటుకు ఓకే చెప్పింది. దీంతో గతంలో హైదరాబాద్ ను ప్రమోట్ చేసినట్లే విశాఖ కూడా ఐటీకి కేరాఫ్ అడ్రస్ గా మారనుందని చెబుతున్నారు.

# 'మైనర్' వయసులో రేలిప్ చేశాడు.. వృద్ధాప్యం లో 'శిక్ష'



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత న్యాయవ్యవస్థలో అరుదైన, ఆశ్చర్యకరమైన తీర్పు వెలువడింది. రాజస్థాన్‌లో 1988లో జరిగిన అత్యాచార కేసులో నేరం జరిగినప్పుడు మైనర్‌గా ఉన్న 53 ఏళ్ల నిందితుడికి జువెనైల్ జస్టిస్ యాక్ట్ ప్రకారం శిక్ష విధించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ తీర్పు న్యాయవర్గాల్లోనే కాకుండా ప్రజల మధ్య కూడా తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ సంఘటన 1988లో రాజస్థాన్‌లో చోటుచేసుకుంది. అప్పట్లో 11 ఏళ్ల బాలికపై ఒక మైనర్ బాలుడు అత్యాచారానికి పాల్పడ్డాడు. ఆనాటి విచారణలో ట్రయల్ కోర్టు నిందితుడికి మూడేళ్ల సాధారణ జైలు శిక్ష విధించగా, రాజస్థాన్ హైకోర్టు కూడా ఈ తీర్పును సమర్థించింది.

**సుప్రీంకోర్టులో అనూహ్య మలుపు**

తాజాగా ఈ కేసు సుప్రీంకోర్టులో విచారణకు వచ్చింది. నిందితుడి తరఫు న్యాయవాది, నేరం జరిగిన సమయంలో తన క్లయింట్ మైనర్ అని ధర్మాసనానికి తెలిపారు. ఈ అంశాన్ని అత్యున్నత న్యాయస్థానం పరిగణనలోకి తీసుకుంది. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్ నేతృత్వంలోని ధర్మాసనం, నేరం జరిగిన సమయంలో నిందితుడి వయసు 18 ఏళ్ల లోపు ఉంటే బాల నేరస్థుడిగా పరిగణించాలని స్పష్టం చేస్తూ నిర్ణయం తీసుకుంది.

**ట్రయల్ కోర్టు తీర్పు రద్దు, జువెనైల్ బోర్డుకు అప్పగింత**

సుప్రీంకోర్టు ట్రయల్ కోర్టు విధించిన మూడేళ్ల శిక్షను రద్దు చేసి, నిందితుడిని జువెనైల్ జస్టిస్ యాక్ట్ కింద జువెనైల్ జస్టిస్ బోర్డుకు అప్పగించాలని ఆదేశించింది. ఇప్పుడు నిందితుడి వయసు 53 ఏళ్లు అయినప్పటికీ, నేరం చేసిన సమయంలో అతను మైనర్ కావడంతో ఈ చట్టం వర్తిస్తుందని కోర్టు స్పష్టం చేసింది.

**ఇకపై ఏం జరుగుతుంది?**

జువెనైల్ బోర్డు నిందితుడిని ప్రత్యేక పరిశీలన కేంద్రంలో ఉంచే అవకాశముంది. సాధారణంగా మైనర్ నేరస్థులకు గరిష్ఠంగా మూడు సంవత్సరాల వరకు ఉల్లంఘనకు తగ్గ శిక్ష విధించవచ్చు. అయితే, ప్రస్తుతం వయోవృద్ధుడైన ఈ వ్యక్తిపై అదే చట్టం ఎలా ప్రయోగిస్తారు అనేదే ప్రధాన ప్రశ్నగా నిలుస్తోంది.

**న్యాయపరంగా ఇది ఉదాహరణ స్థాయి తీర్పు**

ఈ తీర్పు భారత న్యాయవ్యవస్థలో ఒక మైలురాయిగా నిలవవచ్చని న్యాయనిపుణులు అభిప్రాయపడుతున్నారు. నేరం జరిగిన సమయంలో వ్యక్తి వయసే ప్రధానమైన అంశమని ఇది స్పష్టంగా నిరూపించింది. చట్టాల అమలు విషయంలో కాలపరిమితి కంటే న్యాయ సూత్రాలు, నైతిక విలువలు ముఖ్యమన్న సందేశాన్ని ఈ తీర్పు ఇచ్చిందని వారు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ తీర్పు చట్టపరంగా చర్చకు తావిస్తూనే, సమాజంలో న్యాయం అనేది ఎంత నాజూకుగా, అయినప్పటికీ తూకంగా పనిచేస్తుందో మరోసారి గుర్తుచేసింది. ఇకపై ఇలాంటి కేసుల విచారణలో నేరం జరిగిన కాలం, నిందితుడి వయస్సు వంటి అంశాలు మరింత ప్రాముఖ్యం పొందే అవకాశం ఉంది. ఈ తీర్పు భవిష్యత్ కేసులలో ఎలాంటి ప్రభావం చూపుతుందో చూడాలి.

## భారత టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఇదే తొలిసారి.. నాలుగో టెస్టులో ప్లేయింగ్ 11 గమనించారా..



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంగ్లాండ్ తో టీమిండియా నాలుగో టెస్ట్ ఆడుతూ బిజీగా ఉంది. మాంచెస్టర్ వేదికగా ఓల్డ్ ట్రాఫోర్డ్ స్టేడియంలో బుధవారం (జూలై 23) నాలుగో టెస్ట్ ప్రారంభమైంది. ఈ మ్యాచ్ లో గిల్ సేన టాస్ ఓడిపోయి మొదట బ్యాటింగ్ చేస్తోంది. ఈ టెస్ట్ కోసం భారత జట్టు ప్లేయింగ్ లో మూడు మార్పులు చేసింది. ఫామ్‌లో లేని కరుణ్ నాయర్‌ను తప్పించి సాయి సుదర్శన్‌ను తీసుకుంది. ఇక గాయపడిన ఆకాశ్ దీప్, నితీశ్ రెడ్డి ప్లేస్‌ల్లో అన్షుల్ కాంబోజ్‌ను అరంగేట్రం చేయించడంతో పాటు శార్దూల్ ఠాకూర్‌కు ఛాన్స్ ఇచ్చింది. నాలుగో టెస్టులో మన జట్టు ప్లేయింగ్ 11 ను గమనిస్తే ఒక ఆసక్తికర విషయం తెలుస్తోంది. 93 ఏళ్ళ భారత టెస్ట్ క్రికెట్ చరిత్రలో తొలిసారి టీమిండియా ఐదుగురు లెఫ్ట్ హ్యాండర్లతో బరిలోకి దిగడం విశేషం. 1932లో టీమిండియా తొలిసారి టెస్ట్ మ్యాచ్ ఆడింది. ఇప్పటివరకు అత్యధికంగా నలుగురు లెఫ్ట్ హ్యాండర్ లతోనే మ్యాచ్ ఆడింది. అయితే ప్రస్తుతం జరుగుతున్న మాంచెస్టర్ టెస్టులో ఈ రికార్డ్ బ్రేక్ అయింది. యశస్వి జైస్వాల్, సాయి సుదర్శన్, రిషబ్ పంత్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ భారత ప్లేయింగ్ ఎలెవన్‌లో ఉన్నారు. ఇప్పటివరకు భారత జట్టు ఆడిన 592 మ్యాచ్ లాడగా.. 5 గురు లెఫ్ట్ హ్యాండర్లతో బ్యాటింగ్ చేయడం ఇదే తొలిసారి కావడం ఆసక్తికరంగా మారింది. ప్రస్తుతం జరుగుతున్న మ్యాచ్ విషయానికి వస్తే రెండో రోజు టీమిండియా 5 వికెట్ల నష్టానికి 298 పరుగులు చేసింది. క్రీజ్ లో శార్దూల్ ఠాకూర్ (35), వాషింగ్ టన్ సుందర్ (7) ఉన్నారు. 4 వికెట్ల నష్టానికి 264 పరుగులతో రెండో రోజు బ్యాటింగ్ ప్రారంభించిన గిల్ సేన ప్రారంభంలోనే జడేజా వికెట్ కోల్పోయింది. ఆర్చర్ బౌలింగ్ లో జడేజా బ్యాట్ ఎడ్జ్ తీసుకోవడంతో స్లిప్ లో బ్రూక్ పట్టిన అద్భుతమైన క్యాచ్ కు పెవిలియన్ కు చేరాల్సి వచ్చింది. తొలి రోజు సాయి సుదర్శన్ (61), యశస్వి జైస్వాల్ (58) హాఫ్ సెంచరీలకు తోడు కేఎల్ రాహుల్ (46), రిషబ్ పంత్ (37 రిటైర్డ్‌హర్ట్) రాణించారు.

## ఇంగ్లండ్ తో 5 టీ20లు, 3 వన్డేలు ఆడనున్న టీమిండియా... షెడ్యూల్ ఇదిగో!

**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా, ఇంగ్లండ్ జట్ల మధ్య వచ్చే ఏడాది జరిగే పరిమిత ఓవర్ల క్రికెట్ సిరీస్ ల షెడ్యూల్ ను భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు నేడు ప్రకటించింది. ఈ పర్యటనలో భారత్ 5 టీ20లు, 3 వన్డే మ్యాచ్ లు ఆడనుంది. ఈ వైట్ బాల్ క్రికెట్ సిరీస్ ల షెడ్యూల్ ను బీసీసీఐ సోషల్ మీడియాలో పంచుకుంది. 2026 జులై 1 నుంచి ఈ పర్యటన షురూ అవుతుంది.

**టీ20 సిరీస్**

మొదటి టీ20- జులై 1 (డుర్హామ్)
రెండో టీ20- జులై 4 (మాంచెస్టర్)
మూడో టీ20- జులై 7 (నాటింగ్ హామ్)
నాలుగో టీ20- జులై 9 (బ్రిస్టల్)
ఐదో టీ20 (సౌతాంప్టన్)

**వన్డే సిరీస్**

మొదటి వన్డే- జులై 14 (బర్మింగ్ హామ్)
రెండో వన్డే- జులై 16 (కార్డిఫ్)
మూడో వన్డే- జులై 19 (లార్డ్స్)



## హార్ట్ టచింగ్ సీన్.. జట్టు కోసం పెయిన్ కిల్లర్స్‌తో బరిలోకి దిగిన పంత్

**హైదరాబాద్ పెన్ పవర్:** మాంచెస్టర్ టెస్టులో ఊహించని సంఘటన చోటు చేసుకుంది. టీమిండియా వికెట్ కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్ కు తొలి రోజు కుడి కాలి వేలికి తీవ్ర గాయం కావడంతో ఆరు వారాల రెస్ట్ అవసరమని డాక్టర్లు సూచించిన సంగతి తెలిసిందే. దీంతో పంత్ సిరీస్ మొత్తానికి దూరమవుతాడనే ప్రచారం జరిగింది. తొలి రోజు నొప్పితో విల విల్లాడిన పంత్ బ్యాటింగ్ చేయడం అసాధ్యమనే అనుకున్నారు. అయితే జట్టు కోసం పంత్ డెడికేషన్ కు హ్యాట్సాఫ్ చెప్పాలిందే. టీమిండియా ఫ్యాన్స్ కు గుడ్ న్యూస్ చెబుతూ పంత్ రెండో రోజు బ్యాటింగ్ కు వచ్చాడు. రెండో రోజు ఆటలో భాగంగా శార్దూల్ ఠాకూర్ ఔట్ కావడంతో పంత్ 8 వ స్థానంలో బ్యాటింగ్ కొనసాగించాడు. జట్టు కోసం పెయిన్ కిల్లర్స్ తో బరిలోకి దిగడంతో స్టేడియంలో ఫ్యాన్స్ పంత్ ను చప్పట్లతో గౌరవించారు. బ్యాటింగ్ చేసిన పంత్ వికెట్ కీపింగ్ బాధ్యతలు చేపట్టే అవకాశాలు లేవు. పంత్ స్థానంలో ధృవ్ జురెల్ వికెట్ కీపింగ్ బాధ్యతలు చేపడతారు. మూడో టెస్టులోనూ పంత్ చేతి వేలికి గాయం కావడంతో జురెల్ కీపింగ్ చేశాడు. 37 పరుగులతో బ్యాటింగ్ కు దిగిన పంత్.. ప్రస్తుతం 39 పరుగుల వద్ద బ్యాటింగ్ చేస్తున్నాడు. ఈ సమయంలో వర్షం పడడంతో అంపైర్లు లంచ్ బ్రేక్ ఇచ్చారు. ఈ మ్యాచ్ విషయానికి వస్తే రెండో రోజు రెండో రోజు లంచ్ సమయానికి టీమిండియా 6 వికెట్ల నష్టానికి 321 పరుగులు చేసింది. క్రీజ్ లో వాషింగ్ టన్ సుందర్ (20), పంత్ (39) ఉన్నారు. 4 వికెట్ల నష్టానికి 264 పరుగులతో రెండో రోజు బ్యాటింగ్ ప్రారంభించిన గిల్ సేన ప్రారంభంలోనే జడేజా వికెట్ కోల్పోయింది. ఆర్చర్ బౌలింగ్ లో జడేజా బ్యాట్ ఎడ్జ్ తీసుకోవడంతో స్లిప్ లో బ్రూక్ పట్టిన అద్భుతమైన క్యాచ్ కు పెవిలియన్ కు చేరాల్సి వచ్చింది. ఈ సమయంలో సుందర్, ఠాకూర్ కలిసి 48 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పి జట్టును ఆదుకున్నారు. లంచ్ కు ముందు 41 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద శార్దూల్ ఔట్ కావడంతో టీమిండియా ఆరో వికెట్ కోల్పోయింది. తొలి రోజు సాయి సుదర్శన్ (61), యశస్వి జైస్వాల్ (58) హాఫ్ సెంచరీలకు తోడు కేఎల్ రాహుల్ (46), రిషబ్ పంత్ (37 రిటైర్డ్‌హర్ట్) రాణించారు. ఇంగ్లాండ్ బౌలర్లలో స్టోక్స్ మూడు వికెట్లు పడగొట్టాడు. డాసన్, ఆర్చర్, వోక్స్ తలో వికెట్ తీసుకున్నారు.





మీనాక్షి చౌదరి ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రశాంతమైన మరియు అందమైన రూపాన్ని పంచుకున్నారు

## దేవర 2 ఇంకెప్పుడు?.. ఆ 9 నెలల గ్యాప్ లో కానిచ్చేస్తారా?



మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. ఆయన ఇటీవల వార్ 2 సినిమా పూర్తి చేసుకున్నారు. హృతిక్ రోషన్ తో కలిసి ఎన్టీఆర్ లీడ్ రోల్ లో నటించిన ఈ సినిమా ఆగస్టు 14న విడుదల కానుంది. ఈ క్రమంలో త్వరలోనే ఎన్టీఆర్ ఈ సినిమా ప్రమోషన్స్ లో పాల్గొంటారు. ఈ సినిమా రిలీజ్ తర్వాత తారక్ మళ్లీ ఫుల్ టైమ్ వర్క్ మోడ్ లోకి వెళ్లిపోతారు. ఆయన ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్న ఎన్టీఆర్ నీల్ ప్రాజెక్ట్ షూటింగ్ లో పాల్గొంటారు. ఈ సినిమా 2026 జూన్లో విడుదల కానున్నట్లు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. అందుకే ఎన్టీఆర్ వరుస షెడ్యూళ్లలో ఈ సినిమా చిత్రీకరణ పూర్తి చేస్తారు. వచ్చే ఏడాది ప్రారంభంలోనే ఇది పూర్తి చేస్తారని అంటున్నారు. ఈ సినిమా తర్వాత త్రివిక్రమ్ ప్రాజెక్ట్ లైన్ లో ఉంది. త్రివిక్రమ్ దర్శకత్వం వహించనున్న భారీ బడ్జెట్ పౌరాణిక సినిమా ప్రీ ప్రొడక్షన్ పనులు ప్రారంభమయ్యాయి. ఇది 2026 ద్వితీయార్థంలో ప్రారంభం కానుంది. ఇవే కాకుండా జైలర్ ఫేమ్ నెల్సన్ దిలీప్ తోనూ ఎన్టీఆర్ సినిమా చేయనున్నారు. అయితే ఈ ప్రాజెక్ట్ ఎప్పుడు ప్రారంభమవుతుందో కచ్చితంగా తెలీదు. అయితే వీటితోపాటు ఆయన దేవర 2 కూడా చేయాల్సి ఉంది. గతేడాది దేవర తొలి పార్ట్ తో మంచి విజయం అందుకున్న ఎన్టీఆర్- కొరటాల శివ రెండో భాగాన్ని తెరకెక్కించాల్సి ఉంది. దేవర సీక్వెల్ ఖచ్చితంగా ఉంటుందని ఆ మధ్య ఎన్టీఆర్ ప్రకటించారు. ఈ సీక్వెల్ కోసం అటు కొరటాల శివ కూడా స్క్రిప్ట్‌ను పూర్తి చేసి ఎన్టీఆర్ కోసం ఎదురు చూస్తున్నారు. కానీ ఇది ఎప్పుడు ప్రారంభమవుతుందో ఖచ్చితంగా చెప్పలేని పరిస్థితి ఉంది. వరుస ప్రాజెక్టులు లైన్ లో ఉండటంతో కొరటాల శివకు ఎన్టీఆర్ ఎప్పుడు డేట్స్ ఇస్తారో అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.
అయితే త్రివిక్రమ్ సినిమా ఆలస్యం అయితే, దేవర 2 సినిమా షూటింగ్ పూర్తి చేయడానికి ఎన్టీఆర్ కు వచ్చే ఏడాది తగినంత సమయం ఉంటుంది. ఇప్పుడు త్రివిక్రమ్- వెంకటేష్ తో ఫ్యామిలీ ఎంటర్టైనర్ తెరకెక్కించనున్నారు. ఈ సినిమాను త్వరగా పూర్చి చేసి 2026 వేసవిలో విడుదలకు చేయాలని ప్లాన్ చేస్తున్నారు. దీని తర్వాత, త్రివిక్రమ్ - ఎన్టీఆర్ సినిమా ప్రీ ప్రొడక్షన్ పనులపై దృష్టి పెట్టాల్సి ఉంది. ఈ మధ్యలో దేవర 2 సినిమా కోసం తారక్ కు దాదాపు తొమ్మిది నెలల సమయం లభిస్తుంది. ఈ గ్యాప్ లో దేవర 2 కంప్లీట్ చేయాలని సన్నాహాలు చేస్తున్నారని ఇన్ సైడ్ టాక్ వినిపిస్తోంది.



ఇషితా రాజ్ తాజా బ్లాక్ డ్రెస్ ఫోటోషూట్‌లో తలపడింది

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com